ఫ్యాన్సీరెడీమేడ్‌దుస్తులకు
ఆర్డరులను
పంపగోరుచున్నాము.
వ్యాపారభోగట్టాలకు
సుందరం స్టోర్సు,
రెడీమేడ్ డ్రెస్ డీలర్సు.
పరశువాకంహైరోడ్, మద్రాస్ 7.

ఆంధ్రపత్రిక.

316647

స్టేషనరీ, అకౌంటు పుస్తకాలు, ఎక్సర్‌సైజు నోటు పుస్తకాలు మున్నగువాని విషయమై ఆందోళన చెందకుడు.
ఈ క్రిందివారికి వ్రాయుడు:
MAMMOTH AGENCIES,
3, Thambu Chetty St,
G. T Madras

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 33 SATURDAY 7th September 1946 No. 135 వెల ఒకఅణా { Founder: K.Nageswara Rao.

ప్రజాపరిషత్తు సమావేశానికి సంస్థానాధీశుల పేచీ

బొంబాయివీధులలో దుకాణాల దోపిడి జరుగుతూ ఉన్నప్పటి దృశ్యం

లీగ్‌కు ప్రాతినిధ్యంలేని సంఘంతో తాము సమాలోచనలు జరపరట

ఢిల్లీ రాజకీయ వర్గాల అభిప్రాయం

కేంద్ర అసెంబ్లీ నవంబరు సమావేశం ముగిసేవరకూ ప్రజాపరిషత్తు ప్రారంభం గాకపోవచ్చు

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5' వచ్చేనవంబరు నెలలో కేంద్రశాసన సభ సమావేశం పూర్తి అయేవరకూ, రాజ్యాంగపరిషత్తు సమావేశమయే అవకాశం లేదని ఇక్కడ విజ్ఞులు అభిప్రాయపడు తున్నారు.

రాజ్యాంగపరిషత్తు విషయంలో సంస్థానాధీశుల వైఖరి ఆనాటికానాడు బాగా స్పష్టపడుతున్నది. సంస్థానాధీశులు తమ తరఫున పని చేయడానికి సంప్రతింపుల సంఘాన్ని (నెగోషియేటింగ్ కమిటి) ఏర్పాటుచేశారు. రాజ్యాంగపరిషత్తు స్థాపించే మిగతా కమిటీలతో ఈ సంఘం సమాలోచనలు, రాయబారాలు జరపవలసి వుంటుంది.

బ్రిటిషుఇండియా తరఫున ఏర్పడే సమాలోచనల సంఘం సంపూర్ణప్రాతినిధ్యం గలదిగా వుండాలని సంస్థానాధీశులు పట్టుదల చూపుతున్నారు సంఘం కనీసం దేశంలోని రెండుప్రముఖరాజకీయ పక్షాలతరఫునైనా (కాంగ్రెస్, లీగు) స్వతంత్రించి నిర్ణయాలు చేయగలిగినదై వుండవలెనట. కాంగ్రెసు ముస్లింలీగుల రెండిటి ప్రాతినిధ్యంలేని కమిటీని సంస్థానాధీశుల కమిటీ అధికారసంపంగా గుర్తించకనే పోవచ్చుననే సూచనలు వైతం కనబడుతున్నవి.

కాంగ్రెస్-లీగ్ రాజీకి భోపాల్‌నవాబు ప్రయత్నం

నరేంద్రమండలి అధ్యక్షుడు భోపాల్‌నవాబుగారు తమ తమ వైఖరుల పునరాలోచించవలసినదని కోరుతూ గాంధిజీకి, జిన్నాగారికీ జాబులు వ్రాసినట్లు విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలియవచ్చినదని 'ఆంధ్రపత్రిక' న్యూఢిల్లీ విలేఖరి వ్రాస్తున్నాడు. తాత్కాలిక స్థిరపరిష్కార పథకముల విషయమై వెనుకటి విధానమును తిరిగి ఆలోచించి కాంగ్రెస్-లీగ్ కలసి పనిచేయడానికి వీలుగా కొత్తవిధానమును నిర్ణయించవలసినదిగా భోపాల్‌నవాబ్‌గారు ఈ లేఖలలో కోరినట్లు కూడా తెలిసినది

ఈజిప్టు మంత్రివర్గంలో మితవాదులరాజీనామా

కొత్త మంత్రివర్గ ఏర్పాటుకు సిద్దికీపాషా సన్నాహాలు

అలెగ్జాండ్రియా, సెప్టెంబరు 6 — ఈజిప్టు ప్రధాని సిద్దికీపాషా మంత్రివర్గములోని మితవాద పక్షస్థులు 4 గురు ఇవ్వాళ తమ పదవులకు రాజీనామా నిచ్చారు.

సిద్దికీపాషా మంత్రివర్గములో మార్పులు చేయాలని ఉద్దేశించి, మితవాదులతో సంప్రతించకుండానే సాదిస్టు పక్షమువారితో మాట్లాడాడని, అది తమకు సమత్మంకాదనీ వీరు అన్నారు.

ఈ మంత్రులు మితవాద పక్షనాయకుడైన హెకల్‌పాషా అధ్యక్షతన సమావేశమై సంగతి సందర్భాలు చర్చించి ఈ నిర్ణయానికి వచ్చారు.

సిద్దికీపాషా, తాను కూడా ఇవ్వాళ రాజీనామా నిచ్చి, మళ్లీ ఆదివారం నాటికి కొత్త మంత్రివర్గము ఏర్పాటు చేస్తానన్నాడు. కొత్త మంత్రివర్గములో సాదిస్టులు ఉంటారన్నాడు

సిద్దికీపాషా ఈ రోజున కూడాను ప్రతినిధివర్గ అధ్యక్షుణ్ణి కలుసుకొన్నాడు. బ్రిటను ఈజిప్టు ఒడంబడికకు కూడాను సమస్యముఖ్యమైన అంతరాయంగా ఉన్న దన్న విషయమై సిద్దికీపాషా ఏమీ వ్యాఖ్యానించలేదు.

నెహ్రూ అధికార నివాసం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5 పండిట్ నెహ్రూయార్క్‌రోడ్‌లోని తన అధికార నివాసభవనానికి గతరాత్రి మారాడు. ఈ భవనానికి ముందరవున్న పబ్లికబయలులో నేటి ఉదయం త్రివర్ణపతాకాన్ని ప్రతిష్ఠించడం జరిగింది.

ప్రార్థనసభకు రాజన్‌బాబు హాజరు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5 హరిజనవాడలో గాంధిజీ ఈ రోజు జరిపిన ప్రార్థన సమావేశానికి డాక్టర్ రాజేంద్రప్రసాద్ హాజరైనాడు. స్వల్పంగా జ్వరభారంచేసినందున మహాత్ముడు ఈ సభలో ఉపన్యసించలేదు.

రాబోవు కాంగ్రెస్ మహాసభ

మీరట్‌లో నవంబరు 22 న ప్రారంభము

లక్నో, సెప్టెంబరు 5 రాబోవు భారత జాతీయ కాంగ్రెస్ మహాసభా సమావేశమును మీరట్‌నగరములో నవంబరు 22 మొదలు 24 తేదీవరకు జరుప సం॥ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యవర్గమువారు నేడు నిశ్చయించిరి. కాంగ్రెసు సభానిర్వహణకుగాను ఒక తాత్కాలిక కమిటీ నేర్పరుచు సూచనను సభవారు ఆమోదించిరి.

నెహ్రూ సుభాష్‌బోసును ఆహ్వానింపవలెను

పాట్నా, సెప్టెంబర్ 5. రాబోవు ఏ. ఐ. సి. సి. సభలో ఈ క్రింది తీర్మానమును ప్రతిపాదింప అ భా. పార్వర్డు బ్లాక్ ఉపాధ్యక్షుడును, ఏ. ఐ. సి. సి. సభ్యుడును అగు పండిత శీలభద్రయాజీగారు నోటీసిచ్చియున్నారు —

"ఏ. ఐ. సి. సి. వారు నేతాజీ సుభాష్ బోసును ఈ దేశమునకు ఆహ్వానించుచున్నారు. రాబోవు కాంగ్రెస్ మహాసభాధ్యక్షునిగా వారి నెన్నుకొనుచున్నారు. వెంటనే భారతదేశము వచ్చి రాబోవు కాంగ్రెస్ మహాసభాధ్యక్షత వహింపవలసినదిగా నెహ్రూ నాయకత్వమున కేంద్రమున ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వము నేతాజీ సుభాష్ బోసును అ. భా. రేడియోద్వారా ఆహ్వానింపవలెనని సభవారు కోరుచున్నారు"

కర్నూల్ జిల్లా రాజీనామా

అమృతసరము, సెప్టెంబరు 5 ప్రతినిధి ఫ్రాంతిక్ బోర్డు అధ్యక్షుడు కర్నూల్ నిరంజనసింగుజిల్ తన అధ్యక్షుపదవికి రాజీనామానిచ్చియున్నాడు. జిల్‌గారి అధ్యక్షతనే జరిగిన సదరు బోర్డు సభలో రాజీనామా అంగీకరింపబడినది.

బ్రిటిష్ మంత్రి వర్గంలో మార్పులు

పెథిక్‌లారెన్స్ విరమిస్తున్నాడు

లండన్, సెప్టెంబరు 5 ఇండియాకు వచ్చిన ముగ్గురు బ్రిటిషుమంత్రులలో నొకరైనట్టియు, బ్రిటిషు నౌకాశాఖామంత్రియైనట్టియు ఏ. వి. అలెగ్జాండరుగారు ప్రస్తుతం ఇండియా కార్యదర్శిగానున్న పెథిక్‌లారెన్సుగారి స్థానే ఆ పదవిని వహిస్తారని లండనులోని "యూనినింగు స్టారు పత్రిక వ్రాసినది. పెథిక్‌లారెన్సు ప్రభువుకు ఇప్పుడు 75 సం॥ వయస్సు వయోవృద్ధులగుటచేత ఇండియా కార్యదర్శి పదవినుండి విరమిస్తున్నారని వ్రాసినది.

ఈ వార్త నిజమని అధికారవర్గముద్వారా ధృవపడలేదు. కాని, బ్రిటిషుమంత్రివర్గములో కొన్నిమార్పులు జరుగనున్నవని మాత్రము అందరికీ తెలిసినవిషయమే. అక్టోబరుమాసములో పార్లమెంటు సమావేశము జరిగేలోపుగానే యీ మంత్రివర్గపుమార్పులు జరుగగలవు.

ఏ. వి. అలెగ్జాండరుగారికి నౌకాశాఖ వ్యవహారములయందు అత్యధికమైన ఆసక్తియున్నది పెథిక్‌లారెన్సు తన అధికార పదవినుండి విరమిస్తాడనే విషయం రాజకీయవర్గములలో అనుకొనుచున్న విషయమే కాని, కాని, ఆయన స్థానే అలెగ్జాండరు గారు ఆ పదవికి వస్తారని మాత్రము ఎవ్వరూ ఊహించలేదు. పెథిక్కు లారెన్సుగారి తర్వాత ఆ పదవికి బాగా తగినవాడు సర్ స్టాఫర్డు క్రిప్సు.

సర్ స్టాఫర్డు క్రిప్సుగారితో సన్నిహిత పరిచయముగల ఒక ప్రముఖునిద్వారా ఈ క్రిందివిషయము తెలియవచ్చు చున్నది. సర్ స్టాఫర్డు క్రిప్సుగారు తన ఆరోగ్య విషయము బాగుపడు చున్నదనియు 1942 సం॥లో తమ చేతిమీదుగానే ఇండియా స్వరాజ్యవ్యవహారమును పరిష్కరించుటకు కృషి ప్రారంభించి యీ సంవత్సరము కూడా ఆ విషయములోనే కొంత కృషిచేసిరి గనుక, ఈ వ్యవహారమును తాము పూర్తిచేయడం కంటె సంతోషకరమైన విషయము తమకింకొకటి లేదన్నారు.

ఆ విషయమేమైనప్పటికీ, సర్ స్టాఫర్డు క్రిప్సుగారు వ్యాపార స్వరాజ్యవ్యవహారాలలోను న్యాయశాస్త్ర స్వరాజ్యవ్యవహారములలోను చాలా అనభవము గలవారు. ఆ రెండు శాఖలలోను ఆయన సేవా సహాయము బ్రిటిషు కార్మిక పక్షమంత్రి వర్గమునకు చాలా అవసరమైయున్నది.

బ్రిటిషు మంత్రివర్గములో మార్పులు జరుగగలవు. కాని తీవ్రమైన మార్పులను జరుగనీయకుండా వీలైనంత తక్కువ మార్పులనే బ్రిటిషుప్రధాని చేయగలడు.

వైస్రాయితో పటేల్‌విందు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5 కేంద్రప్రభుత్వ హోంశాఖాసభ్యుడు సర్దార్ వల్లభాయ్‌పటేల్‌గారు ఈ రాత్రి వైస్రాయి భవనంలో రాజప్రతినిధితో కలసి విందారగించారు

భిండీబజారులో కత్తిపోట్లకు ఆహుతిఅయిన యువకుడు

బొంబై విషమస్థితిలో మార్పులేదు

ప్రచారకశాఖ డైరెక్టర్ ప్రకటన

ఇప్పటివరకు 203 గ్గురి మరణం: 618 మందికి గాయాలు

బొంబాయి, సెప్టెంబరు 6. ఇవ్వాళ ఉదయం 11 గంటల వరకూ పదకొండు మంది కత్తిపోట్లకు గురిఅయినట్లు తెలుస్తుంది. గురువారం ఉదయం 6 గంటల నుంచి శుక్రవారం ఉదయము 6 గంటల వరకూ, మధ్యశాలములో 29 మంది మరణించినారనీ, 100 మంది గాయపడినారనీ తెలుస్తున్నది. కల్లోలం ప్రారంభమైనది. మొదలు నేటివరకూ ఇందు మూలంగా మరణించినవారు 203 గ్గురు అనీ, గాయపడినవారు 618 మంది అనీ తెలిసింది.

మిలిటరీ, పోలీసుబందోబస్తు ఎక్కువ చేయబడినది. అయినా ప్రజలు గుంపులు, గుంపులుగా చేరుతూనే ఉన్నారు.

ప్రధాని బి. జి. ఖేర్ పూనా నుండి ఇవ్వాళ ఇక్కడకు వస్తున్నాడు.

పూర్వవార్తలు

బొంబై, సెప్టెంబరు 5. బొంబైనగరంలో మతకలహదురంతాలు ప్రారంభమై నేటితో ఐదురోజులు గడిచిపోయినవి. ఈ ఐదురోజులలోనూ మరణించినవారి సంఖ్య 201, గాయపడినవారి మొత్తంసంఖ్య 602. ఇవ్వాళ జరిగిన సంఘటనలలోనే 28 మంది చావడము, 89 మంది గాయపడడమూ సంభవించింది

మొట్టమొదటిసారిగా అల్లరులు ప్రారంభమైనప్రాంతాలలో ఇవ్వాళ ఆట్టే సంఘటనలు జరగలేదు. విక్టోరియా గార్డెన్స్‌కు ఉత్తరంగా అల్లరిమూకలు చాలాచోట్ల దాడులు జరిపినవి. అక్కడక్కడ కత్తులతోకూడా పొడుచుకున్నారు.

గురువారం మధ్యాహ్నం 300 బలగంగల ఒకమూక ఉద్రేకంతో నగర ఉత్తర భాగాన ఒక దేవాలయాన్ని దోచివేసింది.

(2 పేజి చూడుడు)

ఢిల్లీరేడియోలో నెహ్రూ ఉపన్యాసాలు

శనివారంరాత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5. తాత్కాలిక కేంద్రప్రభుత్వ ఉపాధ్యక్షుడు ఆనరబుల్ పండిట్ నెహ్రూ ఢిల్లీ ఆల్ ఇండియా రేడియోస్టేషనునుంచి సెప్టెంబరు 7 వ తేదీ శనివారంరాత్రి 8-30 గంటలకు హిందూస్థానీలోనూ, అదేరాత్రి 8-45 గంటలకు ఇంగ్లీషులోనూ ప్రసంగిస్తాడు. ఈ రెండు ప్రసంగాలను భారతదేశంలోని రేడియో స్టేషన్లన్నీ 'రిలే' చేస్తవి.

గోల్డెన్‌రాక్‌లో పోలీసుల కాల్పులు

నల్గురుమరణించారు; 9 మంది గాయపడినారు

గోల్డెన్‌రాక్, సెప్టెంబరు 5 నేడుదయం సుమారు 9 గంటలప్పుడు పోలీసులు కార్మిక సమూహాలపై లాఠీచార్జీ, కాల్పులూ సాగించారు. పోలీసులు 20 మంది సమ్మెదారులను అరెస్టుచేసి లాఠీలాఠీసుకపోతూఉండగా వారిపై కార్మికులు రాళ్లు రువ్వినారనీ, అంతట ఆదనపు పోలీసుదళం వచ్చి లాఠీచార్జీ చేసిరనీ అయినా కార్మిక సమూహం అల్లరులు మానక రాళ్లు విసురుతూనే ఉన్నందున పోలీసులు కాల్చినారనీ తెలుస్తుంది. ఇందుమూలన 4 గురు మరణించారు. 9 గురు గాయపడినారు. లాఠీచార్జీలో దాదాపు 100 మంది గాయపడినట్లుకూడా తెలుస్తుంది.

ఈ సందర్భంలో కార్మిక నాయకుల సమేతంగా పోలీసులు 400 మందిని అరెస్టు చేసినారు

ఈ విషయమై మద్రాస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు చేసిన ప్రకటనవల్ల మరణించినవారు 8 గ్గురనీ, గాయపడినవారు 9 మందీ అనీ లాఠీచార్జిలో దెబ్బలు తిన్నవారు 100 మంది అనీ, పోలీసులలో గాయపడినవారు నలుగురనీ తెలుస్తున్నది

అసెంబ్లీలో అడ్జర్నమెంటు తీర్మానం

చెన్నపురి, సెప్టెంబరు 6, మదరాసు అసెంబ్లీలో ప్రశ్నలకాలానంతరం స్పీకరు

(2 పేజి చూడుడు)

ప్రజాప్రతినిధి పరిషత్ కార్యాలయము

ఇంతవరకు 9 మెమోరాండములను తయారుచేశారు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8 ప్రజాప్రతినిధి పరిషత్ సభ్యులు లెదుర్కొనవలసియుండు వివిధసమస్యల విషయమై తత్సభా కార్యాలయమువారు యింతవరకు తొమ్మిది మెమొరాండములను తయారుచేసియున్నారు. వీనిలో రాష్ట్రములు విడిపోవువిషయమొకటి. విడిపోవువిషయమున ప్రపంచమునందలి యితరదేశములవారు అనుసరించు సిద్ధాంతముల నది తెలియజేయుచున్నది. మరియొక మెమొరాండము మైనారిటీలకు సంబంధించియున్నది. ఇంకా మూడు మెమొరాండములు దేశరక్షణ, విదేశాంగ వ్యవహారములు, రాకపోకశాఖలక్రిందికి రాదగినవై యున్నవి. బ్రిటిష్ అమాత్యపథకము ననుసరించి ఈమూడుశాఖలు యూనియన్ కేంద్రప్రభుత్వపరము గావింపబడియున్నవి ఈ మూడు మెమొరాండములు కాలక్రమేణ ప్రజాప్రతినిధి పరిషత్ సభ్యులకు పంచిపెట్టబడును.

ప్రజాప్రతినిధి పరిషత్ సభ్యులు సుఖముగా కాలక్షేపముచేయుటకు తత్పరిషత్ కార్యాలయమువారు చక్కని యేర్పాట్లు చేసియున్నారు. సభ్యులవసతివారు మంచి యేర్పాట్లు చేసియున్నారు. సాయంతనసమయమున సభ్యులకు సమావేశమగుటకు ఒకక్లబ్బు నేర్పరుప సంకల్పించుచున్నారు. సభ్యుల ఆరోగ్యమువిషయమై శ్రద్ధ వహించుటకు ప్రత్యేకముగా ఒక వైద్యుడు నియమింపబడుచున్నాడు. సభ్యుల ఉపయోగార్థమై ఒక ఆసుపత్రి గూడ నెలకొల్పబడును. ఢిల్లీలో మంచి పుస్తకభాండాగారము లేదు. ఐనప్పటికి రాజ్యాంగనిర్మాణమునకు సంబంధించిన గ్రంథములను సమకూర్చుచున్నారు.

(స్వ. వి)

సింధు, బెంగాల్ రాష్ట్రముల ముస్లింలీగ్ మంత్రివర్గాలస్థితి

కరాచి, సెప్టెంబరు 5 ఈ రోజున సింధుశాసనసభలో ఉపాధ్యక్షురాలు మంత్రివర్గమువారిమీద విశ్వాసరాహిత్య తీర్మానాన్ని అంగీకరించింది ఈ తీర్మానము మీద చర్చ సెప్టెంబరు 11 వ తేదీ జరుగుతుంది.

ఆ తేదికన్నా త్వరలో ఆ తీర్మానము చర్చ జరిగేటందుకు ప్రభుత్వసభ్యులు చేసిన ప్రయత్నము విఫలము అయిపోయింది.

ఈరోజున సింధుశాసనసభవారు సమావేశము అయినారు సమావేశానికిసభ్యులు అందరున్నూ హాజరు అయినారు. ఉపాధ్యక్షురాలు (కాంగ్రెసు) శ్రీమతి జేత సిపాహిమాలని అధ్యక్షత వహించింది సభామందిరానికి ప్రేక్షకులను ఎవరినీ రానీయలేదు. సభాభవన ఆవరణాన్ని సాయుధపోలీసులు ఇనుప టోపీలవారు పహరా ఇచ్చినారు.

అధ్యక్షుడు సయ్యద్ మిరాక్ మహ్మద్ షా తనపదవికి రాజీనామా ఇచ్చినాడు. రెండుపార్టీలవారున్నూ అనగా ముస్లిము లీగుపార్టీవారు కానీ, కాంగ్రెసుపార్టీవారు కానీ తమతమ అభ్యర్థులను అధ్యక్షుపదవికి ఎక్కించడానికి ఏ మాత్రమున్నూ ఆతురపడలేదు. ఉపాధ్యక్షురాలు సిపాహిమాలని అధ్యక్షుపదవికి కలనల్ మోహన్, యం. హెచ్. గజ్దర్, నూర్ షాలపీర్లనూ సూచించింది. కాని వారందరున్నూ అందుకు అంగీకరించలేదు. ఆ తరువాత శాసనసభ మిగతా కార్యక్రమములో పాల్గొన్నది.

అధ్యక్షుణ్ణి పేర్కొనే విషయములో అతి ముక్తసరిగా నిబంధనలను గురించి చర్చజరిగింది. ఒకవేళ ఉపాధ్యక్షురాలుకూడా తన పదవికి రాజీనామా ఇచ్చేట్లయితే శాసనసభా కార్యక్రమము నడిపించడానికి ఎవరినయినా గవర్నరు పేర్కొనవచ్చునని ఆచర్చలో తేలింది.

హిదయతుల్లా మంత్రివర్గముమీద విశ్వాసరాహిత్యతీర్మానాలు అనేకము వచ్చినట్లున్ను సభవారి అభిప్రాయాన్ని ఆ తీర్మానాలను సెప్టెంబరు 11 వ తేదీన చర్చించడానికి అంగీకరిస్తున్నట్లు న్నూ ఉపాధ్యక్షురాలు శ్రీమతి సిపాహిమాలని ప్రకటించింది. రాయ్‌బర్గి, ఆర్. కే. సిద్ధా, మహమ్మదాలీ షా తీర్మానాలు చర్చకు వస్తవి. ప్రశ్నోత్తరాలశాలము అయిన తరువాత ఉపాధ్యక్షురాలు అధ్యక్షుడు తనపదవికి రాజీనామా ఇచ్చినందుకు అళ్ళరపడిపోయినట్లున్నూ, మంత్రివర్గాన్ని ఏవిధముగానయినా నిలబెట్టడానికోసము ఆయన అట్లాచేసినట్లున్నూ ఈ విషయము సమావేశారంభానికి పూర్వము తెలియలేదనీ ప్రకటించింది. సమావేశము తిరిగి శనివారమునాడు అనగా సెప్టెంబరు 7 వ తేదీన జరుగుతుంది

సింధు శాసనసభాధ్యక్షుడు సయ్యద్ మిరక్ మహమ్మద్ షా రాజీనామాతో పాటు సింధుమంత్రులు అయిదుగురున్నూ కూడా రాజీనామాలు తయారుచేసి ప్రధాన మంత్రి హిదయతుల్లా ఇచ్చినట్లు చేయడానికి అనుమతి ఇచ్చినట్లున్నూ ప్రధానామాత్యుడు హిదయతుల్లా మంత్రివర్గాన్ని తిరిగి ఏర్పాటుచేయడానికి ప్రయత్నము చేస్తున్నట్లున్నూ తెలుస్తున్నది.

ఈరోజురాత్రి కాంగ్రెసుపార్టీవారు సీతిగతులను అన్నిటినీ సింహావలోకనము చేసి ఉపాధ్యక్షురాలు సిపాహిమాలని ఆమె పదవికి రాజీనామా లేవు ఇవ్వరాదని నిశ్చయించినారు. ఈ శాసనసభా సమావేశాన్ని మంత్రివర్గమువారు అధికార

2 వ పేజీ చూడుడు.

గంటల పంచాంగం

వ్యయ సం॥ భాద్రపద శు॥ ఏకాదశి
1946సం॥ సెప్టెంబరు 7 శనివారం
శు॥ ఏకాదశి ప 3 48 ఉ పా తె 5-7 వర్జ్యం ప 11-58 ల 1-37 కు.
శు॥ ద్వాదశి సెప్టెంబరు 8 ఆదివారం
ఆ॥ ద్వాదశి సా 4-44 వ్ర 24-0 వర్జ్యం ప 9-20 ల 11-1 కు.

ఆంధ్రపత్రిక
వ్యయ సం॥ భాద్రపద శు॥ ఏకాదశి శనివారము

అవసర వస్తువుల కంట్రోలు

శాంతిని అనుభవించుచున్న దేశమును యుద్ధమునకు ఆయత్త పరచడము సులభమేగాని యుద్ధమును సాగించుచున్న దేశమును తిరిగి శాంతికాలపు పరిస్థితుల కనుగుణముగ మార్చుట అత్యంత కష్టమైన కార్యమని భారత రాజ ప్రతినిధి లార్డు వేవెలు గత సంవత్సరము కలకత్తా అసోసియేటెడ్ వాణిజ్యసంఘ వార్షిక సభలో ప్రసంగించుచు తెలిపెను. వివిధ వస్తువులపై యుద్ధానంతరముకూడ కంట్రోలు ఉంచవలసిన అవసరము ఉన్నదని ప్రకటించెను.

ప్రభుత్వమువారి కంట్రోలు విధానము ఇంచుమించు ప్రజల జీవిత విధానమునె మార్పుచేసి నియమ క్రమములకు లోనుచేసినది. ఇందువలన ప్రజలు అనేక బాధలను అనుభవింపవలసి వచ్చినది. యుద్ధము ముగిసిపోయిన వెంటనే 'సాధారణ పరిస్థితులు ఏర్పడుననియు, వెనుకటి పద్ధతిని జీవితము గడుపవచ్చునని ఆశించిరి. రాష్ట్రములందు ప్రజాప్రభుత్వము లేర్పడుటతో వీరి యాశలు హెచ్చినవి. కాని యుద్ధకాలమున 'నిరంకుశ శాసనముల' ద్వారా కరిపాలన జరిగినట్లె యుద్ధానంతరము ప్రజాప్రభుత్వము లేర్పడిన తరువాత కూడా జరుగుచున్నది. ప్రస్తుత పరిస్థితులలో అట్టిది అని వార్యము. కాని వీలైనంతవరకు ఈ కఠిన కంట్రోల్సును తగ్గించి కేవలము అవసరమైనట్టి కంట్రోల్సును మాత్రమె ఉంచుట ప్రజాప్రభుత్వ కనీస ధర్మమైయున్నది.

ధరలను, ఉత్పత్తి పంపకములను, క్రయ విక్రయములను కంట్రోలు చేయుటలో ఉద్దేశ్యము సామాన్య ప్రజలకు అవసరవస్తువులు న్యాయమైన ధరలకు లభించునట్లు చేయుట. భారత రక్షణ నిబంధనల ననుసరించి అమలులోనికి వచ్చిన కంట్రోల్సు అనేకము ఆ లక్ష్యమును సాధింపలేకపోయినవి.

నేటివరకుకూడ కేవలము ధరల కంట్రోలు చేయుట మాత్రము జరుగుచున్నదేగాని, అట్టి కంట్రోలు ధరలకు ఆయా వస్తువులు ప్రజలకు అందు సదుపాయములను మాత్రము కలిగించలేదు. రాష్ట్రప్రభుత్వమువారు తలపెట్టిన శాసనమునందును అట్టిదాని కవకాశము కన్పించుటలేదు. ప్రభుత్వము వారి దృక్పథమునందె కొంత లోపమున్నట్లు కన్పించుచున్నది అవసర వస్తువుల కంట్రోలు చేయుటకే ఈ బిల్లు ఉద్దేశింపబడినది. ఏవి అవసరవస్తువులని ఇప్పటికి ప్రభుత్వమువారు భావించుచున్నారో అట్టి వస్తువుల పట్టిక అనుబంధమున ఉన్నది. ఆ జాబితా యందు (కొత్త,పాత) మోటారుకారులు చేర్చబడినవి. మోటారు లే విధముగ అత్యవసర వస్తువులలో బోధపడుటలేదు. అంతకంటె కూడ సామాన్య ప్రజల కవసరమైనట్టి ఇతర వస్తువు లెన్నియో కలవు. గుర్తుకు వచ్చినప్పుడు, తోచినప్పుడు వాటిని జాబితా యందు చేర్చవచ్చునని వదలివేసిరి కాబోలు. కార్లధర నిర్ణయము - కనీసము కొత్తకారుల ధర నిర్ణయము రాష్ట్ర ప్రభుత్వమునకు సంబంధించినది. ఆ ధర నిర్ణయము సరిగా లేకున్న ఈ రాష్ట్రమున కుకారుల దిగుమతియే నిలచిపోవచ్చును.

మొన్న రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టబడిన ఇతర బిల్లుల వలెనే ఈ బిల్లుకూడ పని తొందరలో తయారుచేయబడినట్లు కన్పించుచున్నది. గత నాలుగైదు సంవత్సరములలో కంట్రోల్సు ఏవిధముగ పనిచేసినవో పరిశీలించినట్లు కూడ కన్పించదు. గుడ్లు, చేపలధరల, పంపకముల, విక్రయముల కంట్రోలుచేయుట అవసరమని ప్రభుత్వమువారు భావించియుండవచ్చును. కాని కంట్రోల్సు అమలుజరుపుటలో అధికారుల లోపమువల్ల ఎంతో చెడిపోయి, అసలు వస్తువుల కరువు ఏర్పడవచ్చును. ఈనాడు గోధుమ వగైరా ఆహారధాన్య మీ విధముగ ఎంత దుర్వినియోగమగుచున్నది.

ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపుటకు ప్రధాని అంగీకరించెను సెలెక్టుకమిటీవారు క్లాజులవారీగా పరిశీలించి కంట్రోల్సు ప్రజల కుపయోగకరముగ నుండునట్లుగ అవసరమైన మార్పులను చేయవలసియున్నది.

బొంబాయి పరిస్థితి

(1 పేజీ తరువాయి)

ఈ సంఘటనలో 7 గురు మరణించడమూ, ఒకరు గాయపడడమూ సంభవించింది. దేవాలయంలో వున్నవారిలో ఒకరు మూత్రం మఱచుకింద నక్కి బ్రతికిపోయాడు. తర్వాత పోలీసులు వచ్చి ఇతడిని రక్షణస్థలానికి చేర్చారు.

ఇక్కడ మరణించినవారిలో ఒక స్త్రీ కూడా వున్నది. మరొకస్త్రీ గాయపడ్డది. ఒక పసిబిడ్డ కనిపించడంలేదు. పత్రికా విలేఖరులు కొంతమంది సంఘటనానంతరం ఈ దేవాలయాన్ని చూశారు.

గురువారం ఉదయం 8 చోట్ల నిప్పుపెట్టడానికి దుండగీళ్లు ప్రయత్నించారు. వీటిలో ఒకటి గిడ్డంగి, మరొకటి దూదిబోరెములువున్నస్థలం. దురంతాలు ప్రారంభమైనదిమొదలు ఇప్పటివరకు 1,800 మందిని పోలీసులు అరెస్టుచేశారు మత కలహాలు విరివిగా జరుగుతున్న ప్రాంతాల నుంచి కొన్ని కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడమైంది.

కర్ఫ్యూ ఉత్తర్వును మహాపకడ్బందీగా అమలు జరుపుతున్నారు.

ఈరోజు దేవాలయంపై జరిగిన దుష్టుడి సందర్భంలో పోలీసులు 25 మందిని అరెస్టు చేశారు. పోలీసువిచారణ ఇంకా జరుగుతున్నది.

ఇన్స్పెక్టర్ జనరల్ ఇలా ప్రకటిస్తున్నాడు. "తెల్లవారితే శుక్రవారం అనగా గురువారం రాత్రి ఒంటిగంట సమయాన పరిస్థితి ప్రశాంతంగా వున్నట్లు వార్తలు వస్తున్నవి. గురువారం రాత్రి 10-30 గంటలవరకూ పోలీసులు తుపాకి కాల్పులు జరుపుతునేవున్నారు. ఇప్పటివరకు మొత్తం 201 మంది చావడమూ, 602 మంది గాయపడడమూ జరిగింది.

గణపతి సప్తాహపు ఆఖరురోజు ఊరేగింపు శాంతంగానే జరిగింది. ఐనప్పటికీ నగరవిమధ్యస్థితిలో మార్పే మీ లేదు. పరిస్థితి నిన్న ఎంత విషమంగా వున్నదో నేడు అలాగే వున్నది. ఒకచోట నేడు మిలిటరీ కూడా కాల్పులు సాగించింది. పోలీసులు 5 సార్లుకాల్పారు (53 రౌండ్లు)

పోలీసుసహాయంతో నగర పౌరశుద్ధి రక్షణ ఏర్పాట్లు జరుగుతున్నవి. ఏ ఇతర దుకాణాలలోనైనా రేకుల్లు తెచ్చుకొడానికి కూడా సౌకర్యాలు కలిగిస్తున్నారు."

గ్రీసురాజు స్వదేశం చేరేందుకు ఏర్పాట్లు

ప్రధాని చాల్డారిస్ ప్రకటన

లండను, సెప్టెంబరు 6. గ్రీసురాజు హెల్లెనిస్ జార్జి స్వదేశం చేరడానికి ఏర్పాటులన్నీ రేపటికిగానీ, శనివారం నాటికిగానీ పూర్తి అవుతాయని గ్రీసు ప్రధాని కాన్‌స్టంటైన్ చాల్డారిస్ ప్రకటించాడు.

ప్రధాని చాల్డారిస్ నిన్నను పారిసు నుంచి ఇక్కడికివచ్చి రాజును సందర్శించాడు. ఇవ్వాళకూడా ఇంకొకసారి రాజును సందర్శిస్తాడు.

గ్రీసు ఎన్నికల ఫలితాలను రాజుకు తెలపడానికీ, రాజు ప్రయాణం ఎట్లా ఎప్పుడు జరగాలో చర్చించడానికీ, దేశ పరిస్థితి తెలియచేయడానికీ, పారిస్ సమావేశంలో తమ దేశానికి సంబంధించిన వ్యవహారాలు ఎట్లా ఉన్నాయో వివరించడానికి తాను లండన్ వచ్చినట్లు చాల్డారిస్ రాయిటర్ విలేఖరితో మాట్లాడుతూ అన్నాడు

ముస్లింలీగు కాంగ్రెసుతో సహకారము చేయవలెను

ఈజిప్షియన్ మెయిలు పత్రిక అభిప్రాయం

కైరో, సెప్టెంబరు 6. "భారతదేశము మళ్లీ ఒకసారి స్వాతంత్ర్యపురోగమనానికి భారతదేశమే అంతరాయము కలుగచేసుకొంటున్నది" అని "ఈజిప్షియన్ మెయిలు" పత్రిక సంపాదకీయ వ్యాసము వ్రాసింది.

"నిజముగా భారతదేశము చాలా ముందుకు పోకలిగింది. భారతీయసభ్యులతో నూతనప్రభుత్వము ఏర్పడ్డది. ఈవిధముగా జరగడానికి ఇదే మొదటిపర్యాయము. భారతదేశ ఇతిహాసములో ఇది ఒక మహా గొప్ప ఘటన అనే చెప్పవచ్చును పండిత జవాహర్‌లాల్ నెహ్రూయన్నూ ఆయన అనుచరులన్నూ అధికారధారంధర్యము వహించి సంపూర్ణ స్వాతంత్ర్యోదయానికి ఎదురుచూస్తున్నారు వారు వారికి వచ్చిన సదవకాశాన్ని పోగొట్టుకొనలేదు. అయితే హిందూముసల్మానులు ఉభయులకున్నూ ఐకమత్యములేనిదే ఆ స్వాతంత్ర్యోదయము కొంపలదు.

జిన్నాపైఖరి చాలా విచిత్రముగా ఉంది. ఆయన అతిపట్టుదలతో ఉన్నాడు. కాంగ్రెసువారు తమను అణచివేస్తారేమోననేభయము కొంతమంది ముస్లిములకు ఉన్నమాట వాస్తవమే. కాంగ్రెసునాయకుల అభయవచనాలు వారిని శాంతపరచలేకపోయినవి. కలకత్తా చావులతోనూ, బొంబాయి తగాదాలతోనూ అన్యోన్య సహకారము అత్యవసరము అని రుజువు అయింది అట్లా కాకపోతే భారతదేశములో అంతర్యుద్ధము ఘోరముగా జరుగుతుంది. ముస్లిములిగువారు తమ సభ్యుల మూర్ఖపుపట్టుదలకన్నా భారతదేశస్వాతంత్ర్యము చాలా ముఖ్యము అని గుర్తిస్తే తప్ప గమ్యము దేరలేరు" అని ఈజిప్షియన్ మెయిల్ పత్రిక వ్రాసింది.

బ్యాంకు ఉద్యోగుల సమ్మెనుఅంతముచేయుడు

పండిత నెహ్రూ సలహా

కలకత్తా, సెప్టెంబరు 6. పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు నేటి ఉదయము న్యూఢిల్లీనుండి టెలిఫోనులో మాట్లాడుచు సమ్మెను అంతముచేయు సర్వప్రయత్నములు చేయవలసినదని, తగాదాను మధ్యవర్తి పరిష్కారమునకు పంపవలసినదని ఇంపీరియల్ బాంకు భారతోద్యోగుల సంఘాధ్యక్షుడగు డా॥ నలినాక్ష సన్యాల్‌గారిని కోరుచున్నారు అ. ప్రె.

ఉత్తరాల బట్వాడా

నగరంలోని కొన్ని ప్రాంతాలలో ఉత్తరాలను ఇంటింటికివచ్చి బట్వాడా చేయడానికి వీల్లేకపోతున్నది. కల్లోల ప్రాంతానికి నడిబొడ్డుగావున్న మూండలి పోస్టాఫీసులో ఉత్తరాల బట్వాడా ఆపివేశారు. దీని బట్వాడా శాఖను జనరల్ పోస్టాఫీసుకు మార్చారు. బాదాపు 50 వేల ఉత్తరాలు, బంగీలు గత ఐదురోజులలో బట్వాడా కాక నిలచిపోయినట్లు అధికారులు ప్రకటిస్తున్నారు

రెండువేల ఆయుధములను పోలీసులు పట్టుకొనిరి

లఖ్నో, సెప్టెంబరు 6. వాల్టు పెట్టెలలోనుండిన 2 వేల బాకులను, కత్తులను పోలీసు అధికారులు లఖ్నో రైల్వే పార్సిల్ ఆఫీసులో పట్టుకొనిరి. ఈ 4 పెట్టెలను పోలీసులు పరిశీలించుకొనిరి. ఈ ఆయుధములు అందజేయబడునని, అవి ఎవ్వరికి పంపబడెనో ఆ స్థానిక ఆయుధ వర్తకులకు అధికారులు తెలిపియున్నారు ఆగస్టు 31 తే ఈ పార్సెలు ఆఫీసులోనికి పెద్ద కత్తులు, బాకులు కల 2 పెట్టెలను పోలీసులు పట్టుకొనియుండిరి. అ. ప్రె.

గోల్డన్ రాక్ పోలీసు కాల్పులు

1 వ పేజీ తరువాయి

గారు సభవారికి శ్రీ విల్లలమర్రి వెంకటేశ్వరులుగారు నోటీసుయిచ్చిన యీ క్రింది అజర్జున్ మెంటు తీర్మానమును చదివి వినిపించారు. "తిరుచినాపల్లిజిల్లా పోలీసు సూపర్నింటెండు ఈమధ్యగైకొన్నచర్యవల్ల 5 వ తేదీన రైల్వేలేబరు యూనియను కార్యాలయంలోకి మలబారు స్పెషల్ పోలీసు చొరబడుటవల్ల, నిరాయుధులైన కార్మికులపై తుపాకులు కాల్పుటవల్ల, ఉదయం 8 గంటలకు మంచీచెడ్డాలేక, కఠినంగా లాఠీఛార్జిచేయుటవల్ల 4 గురు కార్మికులు మరణించటం, 9 గురు తీవ్రముగా గాయపడటం 100 మందికి గాయాలు తగలటం ఈవిధంగా రైల్వే మేనేజరు తిరస్కార విధానమును పక్షపాతముతో పోలీసులు సమర్థించుచుండుటవల్ల తీవ్రపరిస్థితి ఏర్పడుటయు, అందువల్ల సమ్మెలో ఉన్నవారికి గాని, సమ్మె సంబంధంగలవారికిగాని ఏ మాత్రమూ క్షేమప్రదముకాదని ప్రజా విశ్వాసము చలించుటయు విపరీతమైన భయ మేర్పడుటయు జరిగినది. ఈ సందర్భంలో కాంగ్రెసు ప్రభుత్వంవారు అవలంబిస్తున్న విధానంపట్ల ప్రజలకు, కార్మికులకు పెద్ద శంక ఏర్పడింది, అందువల్ల గోల్డెన్‌రాక్‌లో ఏర్పడిన ఈ పరిస్థితిని చర్చించుటకు ఈ సభా వ్యవహారమును బాయిదా వేయవలసిందిగా కోరుచున్నాను"

ఈ తీర్మానమును వెంకటేశ్వర్లుగారు ప్రతిపాదించరాదనీ, అయితే పరిస్థితిని రేనిముషాల్లో వివరించవలసిందనీ స్పీకరుగారు కోరారు.

శ్రీ కల్లూరు సుబ్బారావుగారి తీర్మానమే అర్థమును స్పష్టము చేయుచున్నది కాబట్టి వ్యాఖ్యానంతో నిమిత్తం లేదన్నారు.

పి. వెంకటేశ్వర్లుగారు తిరుచినాపల్లి కాల్పుల గూర్చి అజర్జున్ మెంటు ప్రతిపాదించుటకు అవకరం లేల్పుచు, "మన శాసనసభ్యుడు ఆనందనంబియారు గాయపడి అరెస్టుచేయబడెననియు, 1050 మంది అరెస్టయిరనియు అందు డా॥ రాజనుగారి మనుమని భార్యకూడ గలదనియు, నాయకులను అనవసరంగా అరెస్టు చేయబడినదనియు, శాంతంగా సమ్మె జరుపుతూవుంటేయిటువంటి పోలీసుదౌర్జన్యం జరుగుచున్నదనియు చెప్పిరి.

ఇస్మేలుగారు, లీగునాయకుడు, కమ్యూనిస్టులతో తమకు విభేదాలున్నా, యీ విషయం చాల అత్యవసరమయిన విషయం గనుక, అందరు శాంతి కోరుచున్నారు గనుకను, యీ సభోపన్యాసకుడొకడు నొచ్చియున్నందునను, ప్రధాని ప్రభుత్వవైఖరిని స్పష్టంగా తెలిపినచో దురదృష్ట పరిస్థితులు తొలగిపోగలవని, సూచించిరి.

ప్రధాని, కమ్యూనిస్టు సభ్యుడు యిచ్చిన తీర్మానంలో అతను చెప్పిన భోగట్టా అంతా లేదని, తమకు సంఘటన గూర్చి పూర్తి వివరాలు రాలేదనీ చెప్పిరి. పూర్తిచర్చకు మాకు అభ్యంతరంలేదు పరిస్థితులు ఎట్లా ఉన్నాయో యీ సమ్మెలు ప్రోత్సాహించుచున్నవారు ఎట్లు ప్రవర్తిస్తున్నారో అందరికి తెలియుటకును చర్చ సంగీకరించుటకు ప్రభుత్వానికి అభ్యంతరం లేదనియు రేపు చర్చించ వచ్చుననియు చెప్పిరి.

స్పీకరు-రేపు వీలులేదు, నిబంధనల ప్రకారం నేడు 4 గంటలకే "సభా విరామ ప్రతిపాదన చర్చించాలి.

ప్రధాని-సభా విరామానికి నే సంగీకరించను. ప్రతిపక్ష పక్ష నాయకుడు యీ విషయం సభలో చర్చ కోరెను గనుక రేపు చర్చింప వంటినంటిని

స్పీకరు,సభ ముగిసిన తరువాత 5 గం. ఏ విషయమైన చర్చింప వచ్చునా, కనుక రేపు 5 గం. యీ విషయం చర్చించుటకు వెంకటేశ్వర్లుగారు అంగీకరింతురా ఘని అడిగిరి. వారంగీకరించినందున రేపు చర్చింపబడు ననిరి.

యస్. ఐ. రైల్వే సమ్మె

జనరల్ మేనేజర్ ప్రకటన

చెన్నపట్నం, సెప్టెంబర్ 6. ఎస్.ఐ. రైల్వే జనరల్ మేనేజర్ ఈ దిగువ ప్రకటన చేశాడు: పగటి గుడ్సుబండ్లూ, పాసెంజరు బండ్లూ మామూలుగా ప్రయాణం సాగిస్తూనే వున్నాయి. 5 వ తేదీ 8 గంటలవరకూ 6,720 మంది సమ్మెదారులు తిరిగి పనిలో ప్రవేశించారు. తాత్కాలికంగా నియోగింప బడినవారిసంఖ్య ఇంతవరకూ 5,523.

సమ్మె మానవలసినదని సలహా

అలహాబాదు, సెప్టెంబరు 5. తూర్పుండియన్ రైల్వే పనివారి యూనియను ఎస్. ఐ రైల్వే సమ్మెదార్లయెడల సానుభూతి తెలుపుచు, తాత్కాలిక ప్రభుత్వము స్థాపింపబడి యుండుటచే వారు సమ్మె మానివేయవలెనని కోరుచున్నారు.

అ. ప్రె.

పాలస్తీనా సమాలోచనలలో యూదు సంఘం పాల్గొనదట

బ్రిటిష్ వలసశాఖ కార్యదర్శికి లేఖ

లండన్, సెప్టెంబర్ 5. పాలస్తీనా భవిష్యత్తు విషయమై సమాలోచనలు జరిపేందుకు వచ్చే సోమవారంనాడు లండన్లో ప్రారంభం కానున్న సమావేశంలో, బ్రిటిషు ప్రభుత్వంపెట్టిన మరతుల మీద, తాము పాల్గొనా జాలమని యూదు సంఘంవారు బ్రిటిషుప్రభుత్వ వలసశాఖ కార్యదర్శి జార్జిహాల్‌కు ఒక లేఖ వ్రాశారు అయితే తాము ప్రతిగా సూచించిన మరతులమీదనైతే పాల్గొంటామని వారు వ్రాశారు. ఈ విషయమై ఇక బ్రిటిషు మంత్రివర్గమే ఏదో ఒకటి చేయవలసి వున్నది.

బ్రిటిషు ప్రభుత్వ పక్షులూ విదేశాంగ, వలస కార్యాలయాల ఉద్యోగులూ ప్రస్తుత పరిస్థితినిసరించి ఆలోచిస్తున్నట్లు తెలియవచ్చింది. యూదుసంఘంవారి దృక్పథానికి అనుగుణంగా కొన్ని మార్పులు జరిగితేతప్ప సమావేశంలో యూదు ప్రతినిధులు పాల్గొనే అవకాశం ఏమీ కనిపించడంలేదు.

జార్జిహాల్‌కు వ్రాసిన లేఖలో యూదు సంఘంవారు సంప్రతింపులు ప్రారంభమైన నాటినుంచీ కోరుతున్న రెండు ప్రధానాంశాలనే తిరిగి కోరారు. అవి (1) పాలస్తీనాలో స్వయం సమృద్ధమైన యూదు రాజ్యాన్ని స్థాపించడమే సమావేశ చర్చలకు ప్రాతిపదికగా ఉండాలి. (2) సమావేశంలో పాల్గొనే యూదు ప్రతినిధుల సెన్నుకొనడంలో పూర్తిస్వేచ్ఛ ఉండాలి.

బ్రిటిషు ప్రభుత్వం నిన్నను, యూదు సంఘానికి చెందని యూదులకూ, యూదు సంస్థలకూ మొత్తం 16 ఆహ్వానాలు పంపింది. అగుడాస్ ఇస్రేల్ అనే సంస్థకూ, బ్రిటిషు యూదు ప్రతినిధుల సంఘానికీ, ఆంగ్లో యూదుసమితికీ, బెల్ అవిన్ మేయర్ డాక్టర్ జోసెఫ్ హార్ట్జ్‌కూ ఈ ఆహ్వానాలు వెళ్ళాయి. అగుడాస్ ఇస్రేల్ సంస్థ నిన్న పారిస్‌లో పెద్ద సభ జరిపి, యూదుల తరఫున వ్యవహరించడానికి యూదు సంఘానికి గల హక్కునను సవాల్ చేసింది. ఈ సంస్థ తాను లండన్ సమావేశంలో పాల్గొంటానని ఇదివరకే సూచించింది అంగ్లో యూదు సమితే ఆహ్వానాన్ని అంగీకరించడమా మానడమా అని ఆలోచిస్తున్నది.

యూదుసంఘం వ్రాసిన లేఖను పురస్కరించుకొని, వారు సమావేశంలో పాల్గొనడానికి ఎందుకు నిరాకరించారో, ఏ మరతులమీద నైతే పాల్గొంటారో వివరంగా, స్పష్టంగా తెలియచేయవలసిందని జార్జిహాల్ ఆ సంఘానికి ఒక ఉత్తరం వ్రాసినట్లు తెలిసింది.

పాలస్తీనా అరబ్బుపక్ష మాజీ కార్యదర్శి, లండన్, వాషింగ్టన్, జెరూసలేమ్‌లలోని అరబ్బు కార్యాలయాల డైరెక్టరు జనరలూ అయిన మూసాఎల్ అలామీ లండన్ సమావేశానికి రావలసిందన్న ఆహ్వానాన్ని తిరస్కరించాడు. అరబ్బు హయాలీర్ కమిటీకి చెందిన నలుగురు సభ్యులూ కాక, ఆహ్వానాన్ని తిరస్కరించిన అరబ్బు ఈతడొక్కడే.

అరబ్బు లీగు కార్యదర్శి అజ్జాంపాషా సమావేశంలో పాల్గొనడం ఖాయమని తెలుస్తున్నది ఇంతవరకూ ఈదిగువఅరబ్బు ప్రతినిధులు సమావేశానికని లండన్ చేరారు (1)బ్రిటన్లోని లెబనాన్ మంత్రి కామిల్ చమౌన్ (2) బ్రిటన్లోని సౌదీ అరేబియా మంత్రి షేక్ ఫౌజాన్ బాబాయటరుంచి వచ్చేవారిలో, మొట్టమొదటివాడు ఇరాక్ విదేశాంగమంత్రి డాక్టర్ ఫాదిల్ జమాలీ అనీ, అతడు రేపు వస్తాడనీ తెలుస్తోంది. అరబ్బు రాజ్యాల ప్రతినిధులు లండన్ వెడుతున్నారని అరబ్బు లీగు ప్రకటించింది. మానవత్వం, న్యాయం, ప్రజాస్వామికం ప్రాతిపదికగా ఉన్న నిర్వివాద హక్కులమీదా, దైవసహాయంమీదా ఆధారపడి పాలస్తీనాకు న్యాయం జరిగేటట్లు చేయడానికి అరబ్బుదేశాల ప్రతినిధులు కృషి చేయబోతున్నారని అరబ్బు లీగు ప్రకటించింది.

పాలస్తీనా సమస్యమీద అరబ్బులు యుద్ధం కోరుతున్నారా అని అడ్గగా లేదనీ, వారు శాంతే కోరుతున్నారనీ,అది తాము కోరేవిధంగా ఏర్పడాలంటున్నారనీ కార్యదర్శి అజ్జాంపాషా అన్నాడు.

ట్రీస్టీ విషయమై ఇటలీ కోర్కెలు

పారిస్, సెప్టెంబర్ 5. వెనీజియా గిలియామీద ఇటలీకి హక్కున్నదని ఇటలీ ఉపప్రధాని ఇవానో బోనోమీ మొన్న సోమవారంనాడు ఇటలీ రాజకీయ ప్రాదేశిక సంఘం ముందుచేసిన ప్రసంగంలో వాస్తవ విషయాలను మరుగుపుచ్చాడని సోవియట్ ప్రతినిధి ఆండ్రీ విషిన్‌స్కీ ఇవ్వాళ తీవ్రంగా విమర్శించాడు.

ఇటాలియన్లు పోరాడడంలోకంటే పారిపోవడంలో మొనగాళ్ళని అందరికీ తెలుసుననీ, చారిత్రక సత్యాలను మరుగుపుచ్చడంలో బోనోమీ తన పూర్వీకుల అడుగుజాడలనే అనుసరిస్తున్నాడనీ విషిన్‌స్కీ అన్నాడు

ట్రీస్టీ, ఇస్ట్రియాల సమస్యా పరిష్కారానికి యుగోస్లావియా చేసిన ప్రతిపాదనలను బలపరుస్తూ, ఆ ప్రాంతం అభివృద్ధికి ట్రీస్టీ ప్రధానకేంద్రం అని విషిన్‌స్కీ అన్నాడు ఇటలీవారికి అప్పగింపబడకముందు ట్రీస్టీ యూరప్‌లో మూడవ రేవుగా ఉండేదనీ, వారిచేతుల్లోకి పోయాక అది పతనమయిందనీ అతడన్నాడు.

ఈ ఉదయం సైనికసంఘ సమావేశంలో ఇటు రష్యా యుగోస్లావియాలకూ, అటు బ్రిటన్‌కూ తీవ్ర భేదాభిప్రాయాలు వచ్చాయి ఇటలీ ఒడంబడికలో, ఆదేశం నుంచి యుద్ధసామగ్రిని పొందేందుకు గ్రీసుకు అవకాశంఇస్తూ ఒక మరుతు చేర్పడం విషయమై ఈ విభేదం వచ్చింది. రష్యా ప్రతినిధి ఆ మరుతు చేర్పడం అనవసరం అన్నాడు బ్రిటిషు ప్రతినిధి ఆలెగ్జాండర్ అది అవసరమన్నాడు. అధ్యక్షత వహించిన పోలాండు ప్రతినిధి సమావేశం వాయిదా వేశాడు.

కలకత్తాలో తిరిగి ప్రారంభం అయిన అల్లరులలో 29 మందికి గాయాలు

పరిస్థితి యథాస్థితికి వచ్చినట్లు అధికార ప్రకటన

కలకత్తా, సెప్టెంబరు 6. నిన్నటి అల్లరులలో 10 మందికి గాయాలైనవనీ ఇందులో ముగ్గురు మరణించారనీ నిన్నరాత్రి 8-30 గంటలకు అధికారులు ప్రకటించారు కాని అధికారుల లెక్కలకూ ఇతరుల లెక్కలకూ చాలా వ్యత్యాసమున్నది.

4 గురు మరణించారనీ 25 మంది గాయపడ్డారనీ, "హిందూస్తాన్ స్టాండర్డు" లెక్క వేసింది.

3 గురు మరణించారనీ, 12 మందికి గాయాలైనవనీ 'స్టేట్స్‌మన్' వ్రాసింది. మొత్తంమీద 21 మందికి గాయాలైనవనీ ఇందులో 3 గురు మరణించారనీ సేమన లిస్టు ప్రకటించింది. పూర్ణింగు న్యూసు, 12 మందికి కత్తిపోట్లు తగిలినవనీ ఇందులో ముగ్గురు చనిపోయినారనీ లెక్క చెప్పింది. అమృత బజారు పత్రిక ప్రకటించిన వార్త ప్రకారం 12 మందికి కత్తిపోట్లు తగిలినవి. ఇందులో 3 మరణించారు.

నిన్న మిలిటరీవారు ఒక పర్యాయము తుపాకులు పేల్చారన్న వార్త అధికార రీత్యా ఇంకా నిర్ధారణకాలేదు. మిలిటరీవారు ఒకతూరి తుపాకులు పేల్చి ఒక జన సమూహాన్ని చెదరగొట్టారని అమృత బజార్ పత్రిక ప్రకటించింది. ప్రొద్దున హరిజన్ రోడ్డుమీద రెండు జనసమూహాలు కయ్యానికి కాలుదువ్వుతుండగా, మిలిటరీవారు 4 రౌండ్లు పేల్చారని స్టేట్స్‌మన్ వ్రాసింది.

విచారణ సంఘానికి సర్ పాట్రిక్ స్పెన్సు అధ్యక్షత

కలకత్తా, సెప్టెంబరు 5. బెంగాలు ప్రభుత్వము ఇలా ప్రకటించింది—ఇటీవల కలకత్తాలో జరిగిన అల్లరులను దర్యాప్తు చేయుటకోసం బెంగాలు ప్రభుత్వము నియమించ దలపెట్టిన విచారణ సంఘానికి అధ్యక్షత వహించ వలసిందిగా భారత దేశపు చీఫ్ జస్టిస్ అయిన సర్ పాట్రిక్ స్పెన్సును ఆహ్వానించడమైనది. వారు అందుకు అంగీకరించడం కూడా జరిగింది. మిగతా విచారణ సంఘ సభ్యుల పేర్లు సకాలంలో ప్రకటింపబడతవి."

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5. విచారణ సంఘ సభ్యుల పేర్లను వ్యవహారమర్యాదగా బెంగాలు గవర్నరే ప్రకటించినప్పటికీ, సభ్యులుగా ఎవరిని నియమించవలసింది గవర్నరుకంటె పై అధికారులే నిర్ణయిస్తారని తనకు తెలిసిందని, యు పి. విలేఖరి వ్రాస్తున్నాడు

విచారణ సంఘానికి చీఫ్ జస్టిసు సర్ పాట్రిక్ స్పెన్స అధ్యక్షత వహిస్తాడనీ, పాట్నా హైకోర్టుకు చెందిన ముస్లింజడ్జి ఒక్కణి మద్రాసు హైకోర్టుకు చెందిన హిందూజడ్జి నొక్కణి మిగతా సభ్యులుగా నియమిస్తారనీ తనకు నమ్మకంగా తెలిసిందని కూడ ఆ విలేఖరి వ్రాస్తున్నాడు:

లీగుమంత్రివర్గాల స్థితి

(1 పేజీ తరువాయి)

కార్యక్రమాన్ని కొనసాగించడానికి ఏర్పాటుచేసినవారనిన్నీ అట్లా మంత్రివర్గమువారు కార్యక్రమాన్ని కొనసాగించలేకపోయేట్లయితే మంత్రివర్గమువారు తమ పదవులకు రాజీనామాలను ఇచ్చి ప్రతికూల పక్షమువారు మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి అంగీకరించవలెనని గవర్నరుకు వ్రాయడానికిన్నీ కొయలిషన్ పార్టీవారు నిశ్చయించినారు.

బెంగాలు శాసనసభ

కలకత్తా, సెప్టెంబరు 5. బెంగాలు శాసనసభ సెప్టెంబరు 12 వ తేదీన సమావేశము అయినప్పుడు యూరోపియను సభ్యులు తా అమోదించినా అమోదించకపోయినా కాంగ్రెసు సభ్యులు ప్రస్తుత బెంగాలు మంత్రివర్గము మీద విశ్వాస రాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించదలచినట్లు రూఢిగా తెలుస్తూ ఉంది. మంత్రివర్గము విషయములో ఈ మధ్య ప్రతికూల పక్షసభ్యులు కొంతమంది గవర్నరును కలుసుకొని మాటలాడినారు. ఈ స్థితిలో గవర్నరు మంత్రివర్గము విషయములో జోక్యము కలుగచేసుకోడనిన్నీ, ఈ విషయము శాసనసభవారి వైఖరిని ఆయన కని పెట్టతలచినాడనీ ఆయన సంభాషణవల్ల వారికి తోచింది. (ఇది యునైటెడ్ ప్రెస్ వారి వార్త)

విశ్వాసరాహిత్య తీర్మానం రాదు

కలకత్తా, సెప్టెంబరు 5 వచ్చేవారము జరిగే బెంగాలు శాసనసభలో మంత్రివర్గమువారి మీద కాంగ్రెసు పార్టీవారు విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించరని విచారించగా తెలుస్తూఉంది. ఈ విషయములో ఇంతవరకూ కాంగ్రెసు పార్టీవారు ఏ నిర్ణయానికిన్నీ రాలేదు. ఇది (అ. ప్రె. వారి వార్త.)

మీ దృక్పథం సరియైనది కాదు

మహాత్మునికి గోవా అధికారుల సమాధానము

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5. సెప్టెంబరు 1 తేదీన మహాత్ముడు గోవా అధికారులకు ఈ క్రింది తంతి వార్త పంపియుండెను.

"స్వదేశవ్యవహార ఛిద్రములలో సైతము ప్రపంచ సానుభూతిని ప్రపంచాభిప్రాయమును లక్ష్యపెట్టు దేశములన్నియు విదేశీయులను విదేశీయ పత్రికా విలేఖరులను తమ దేశములలోనికి రానిచ్చుచున్నవని వింటిని పోర్చుగీసు ప్రభుత్వము యితరుల విమర్శలయెడల ఉపేక్షాభావము వహించుచున్న నదిభావించి యుండవలసినదికాదు.

ఈ తంతివార్తకు సమాధానంగా గోవా ప్రభుత్వ ప్రచారశాఖాధికారినుండి మహాత్మునికి ఈ తంతివచ్చినది. "వెలుపలినుండి వచ్చినవారు సంక్షోభము కలుగజేయు ప్రయత్నములు గావించినప్పటికి ఈ దేశములో గృహాచ్ఛిద్రము లేమియు లేవు మీ దృక్పథము సరియైనదికా



Says Mr. SEED

.... BETTER SEEDS GROW BETTER VEGETABLES In These days of Food-shortage it is folly to experiment with different unknown seeds Consult Pocha's With 60 years' vast experience in seeds they will tell you all about them Pocha's seeds are best and Tested

POCHA'S SEEDS SATISFY!

PESTONJEE P. POCHA & SONS LTD.
8 NAPIER ROAD, POONA

కావలెను

మదరాసు ప్రెసిడెన్సీలో సబ్ రిజిస్ట్రారు ఆఫీసులకు మెట్రికులు, నాన్ మెట్రికులు కావలెను. వివరములకు: The Indo Finance & Transportation Corporation, Delhi

అమ్మకము

జి.ఇ. వైజాగ్ వారి యిన్‌స్ట్రక్షన్సు క్రింద సెప్టెంబరు 6, 7 తేదీలలోను తరువాత రోజులలోను (6 వ తేదీన సదరు తారీఖులు జి. యి. ఆఫీసువద్ద స్పాటుదగ్గర తెలుపబడును) విశాఖపట్టణములోని జి. యి. హారి ఆఫీసువద్దను, కాకినాడలోని ఎ.జి ఇ ఆఫీసువద్దను, గవర్నమెంటు వేలమువారు లైన చారీ అండ్ కంపెనీవారిచే భారీ మొత్తములలో, వడ్రంగిపనిముట్లు, సుత్తెలు, కీటికీలు, జి.ఐ. షీట్లు, పారలు, మామూటీస్ పంపులు, రివెట్సు, ఎలక్ట్రికల్ సామానులు, నిలవమాంసములు, కలప వగైరాయున్నూ యింకా యుపయోగకరములైన యితరసామానులున్నూ వేలము చేయబడును.

నాకవిత్వము పింగళి కాటూరి

వంటి పూజ్యులానందించినది కాస్తచే బస్తీలోగానము చేయుంత 2 ఘడి లిండ్లో స్కూళ్లలో (వంగవాయమాలాపంద్రలాపు, గ్రాడీ ఏ, గుంటూరు)

ఆఫీసు పనివాళ్లు అలసట పోగొట్టుకొనవలెను

వర్కరు కోపము వడుగుచెత్తడ మంపే. కష్టతరమైనవని అన్నమాట అందువల్ల అధికమైన మానసిక శారీరకశక్తి వ్యయమగును ఈ అధికబలము చేకూర్చు కొనటానికి, జవసత్వములు నివ్వగలిగిన ఔషధం వారికి కావాలి. ఆ ఔషధము ప్రతి వైద్యుడూ 'వింకోలా' అనే జవాబిస్తాడు. S. T. V.

కాశ్మీర్ అన్నిదగ్గుల అమోఘనివారిణి అన్నిచోట్ల దొరకును
సీసా రు. 1-12-0
గిరిజా అండ్ కో,
దానవాయిపేట, రాజమండ్రి.

ఉత్తమమైన రకము! చౌకధర!

నిప్పు పెట్టెలు

మంచి కమిషనుతో "స్టాండర్డు" మరియు "కా" బ్రాండు నిప్పుపెట్టెలు చౌక రేట్లలో దొరకును. కొలది ఏజెన్సీలు మాత్రమే ఖాళీగా వున్నవి వివరములకు
STANDARD MATCH INDUSTRIES LTD, MYSORE.

సీసాబిరడాలు

ప్రస్తుత ధరలు

నెంబర్లు	గ్రోసు కీడు
000.00.0.1,2,3	అ. 12/-
4, 5, 6	రు. 1-0
7, 8, 9	రు 1/12
6, 7 (షార్టు)	రు. 1-0
8, 9 (షార్టు)	రు. 1-4
14.15 16.17.18.19.20 (పెద్దవి మూతి బిరడాలు)	రు 5-4

కనీసము రు 10/-లకు ఆర్డరు యివ్వవలెను తెలివరి ఉచితము. స్టాకిస్టు నియంత్రకు ప్రత్యేక రేట్లు. కాబట్టి యింగ్లీషులో వ్రాయవలెను.
COCHIN TRADING CO., Post Box 7803, CALCUTTA.

గురుకుల పార్సీ, పాతివారి ఆయుర్వేద మందులకు ప్రసిద్ధికెక్కినవి. వివరములకు లింగరుని కోటెనాల

మద్రాసు అసెంబ్లీ

అదికారబిల్లులపై చర్చ

మద్రాసు, సెప్టెంబరు 6 రాష్ట్ర అసెంబ్లీ నిన్నను సమావేశమైనప్పుడు, మంత్రులు నాలుగుబిల్లులను ప్రవేశపెట్టిరి అవసరవస్తువుల కంట్రోలు, కార్మిక తగాయిదాల పరిష్కారం, ఇండ్లఅద్దెకంట్రోలు, స్థానికసంస్థలచట్ట సవరణబిలులను ప్రకాశం, గిరి, రాఘవమీనన్, డేనియల్ థామస్ గార్లు ప్రతిపాదించినారు. (ప్రకాశంగారిబిల్లుపై చర్చ నిన్నటిపత్రికలో ప్రకటింపబడినది మిగిలిన బిల్లులపై చర్చ ఇచట ప్రకటింపబడినది)

కార్మికతగవుల మధ్యవర్తిచట్టం

అనంతరం శ్రీ బి. వి. గిరిగారు కార్మిక తగవుల మధ్యవర్తి పరిష్కార (తాత్కాలిక) బిల్లును సభవారు ఆలోచించవలసిందిగ ప్రతిపాదించారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారు బిల్లును పర్కులేమనుకు పంపాలని కోరుతూ, కార్మికసంఘాలను సంప్రదించాలనీ, మధ్యవర్తి పరిష్కారపద్ధతి ఎంతవరకూ మంచిదో జాగ్రత్తగా ఆలోచించాలన్నారు. స్పెన్సరువర్కర్ల సమ్మెకేసు మధ్యవర్తి పరిష్కారఫలితంగా 500 మంది పనులులేకుండా తిరుగుతున్నారు. ఈ తాత్కాలికమే మధ్యవర్తి పరిష్కారం సర్గిగా జరగటంలేదని చెబుతోంది. ఈ బిల్లును తొందరపడి ఇల్లా ఎందుకు ప్రవేశపెట్టాలో తెలియదు భారతరక్షణనిబంధనలు ఒకటి రెండు రోజులలో వచ్చినవి కావు.

శ్రీ కళా. అవి ఉన్నంతకాలం మీరు నీరు ఎత్తకుండానే ఉన్నారు (నవ్వు).

శ్రీ పి. వెంకటేశ్వర్లు ఏమిచేసినా గతాన్నిగూర్చి ప్రస్తావన వద్దు. మధ్యవర్తి పరిష్కారంవచ్చినా సమ్మెలు పోలేదు మధ్యవర్తినియామకం సమ్మెల భగ్నం చెయ్యటానికే సంకల్పించబడినది. ఈ బిల్లును తొందరచెయ్యటం కార్మికోద్యమాన్ని భగ్నం చెయ్యడమే. ఇంతకన్న కనీసవేతనాలబిల్లును వెంటనే ప్రవేశపెట్టాలి. వేతనాలు తృప్తికరంగా లేకపోవడంవల్లనే ఎస్. ఐ. రైల్వే సమ్మె వచ్చింది సింధీయా సమ్మె రానున్నది అందువల్ల ప్రజాభిప్రాయానికి పంపి కార్మికుల ప్రధానహక్కును గౌరవించాలి

బలపరిచేవారు లేనందున వెంకటేశ్వర్లుగారి ప్రతిపాదనను వద్దని స్పీకరు ప్రకటించగా స్వామి సహజానందగారిని వెంకటేశ్వర్లుగారు లేవదీసి ఆయన తమకు బలపరుస్తున్నారన్నారు సహజానందగారు తాము బలపరుస్తున్నామని నోట పలకాలని స్పీకరు అన్నారు. బలపరుస్తున్నానని సహజానందగారు అన్నారు.

హెచ్ యస్ బౌనుగారు బిల్లునుబలపరుస్తూ పెచ్చుపెరిగిపోతున్న సమ్మెలను నివారించుటకు యిట్టిబిల్లు చాలా అవశ్యకమనీ కార్మిక నాయకుల ప్రోత్సాహం మీద ఏర్పల్పకారణాలకు సయితం జరుగుచున్న అనేక సమ్మెలవల్ల ప్రజలకు అవసరమైన కష్టాలు కలుగుచున్నవనీ కార్మికుల స్థాయి పెరిగి సంతృప్తితో ఉండాలంటే యీ విధమైన శాసనాలు కావలెననీ అన్నారు.

అబ్దుల్ హమీద్ ఖాన్‌గారు లేచి కార్మిక తగాదాల పరిష్కారబిల్లు సెలెక్టు కమిటీ విచారణకు పెట్టాలని కోరుతూ ఒక సవరణను ప్రతిపాదించారు.

అన్వార్ సాహేబుగారు; మాటలాడుతూ కార్మికుల సమ్మెలు జరుగకుండా యజమానులు పనివారు సామరస్యంతో మెలగే పరిస్థితులు ఉండేలాగునచేసి పారిశ్రామికశాంతి నెలకొల్పడం అవశ్యకమనీ అపుడే దేశపు పరిశ్రమలు బాగా అభివృద్ధి కాగలవనీ, యీ విషయాలన్నీ సమగ్రముగా సెలెక్టుకమిటీ చర్చించి నిర్ణయించడం మంచిదనీ అని హమీద్ ఖాన్‌గారిసవరణను బలపరచారు.

శ్రీ గోవిందస్వామిగారు ప్రసంగిస్తూ సమ్మెలకు కారణమయ్యే పెద్ద సమస్యలు న్యాయపరిష్కర్తలు తీరుస్తారు కాని కార్మికులు ఏ ఒక ప్రత్యేక వ్యక్తియెడల యజమాని యేదైనా అన్యాయం చేస్తే దానివిషయమై పరిహారం పొందటానికి కూడా యీ శాసనంలో ఏర్పాటు చేయడం అవసరమనీ అన్నారు.

శ్రీ కన్నియప్పన్‌గారుకూడా కార్మికుల కష్టాల పరిహారానికివలయు ఏర్పాటు చేయడం చాలా అవసరమని తెలుపుతూ బిల్లును బలపరిచారు

ఆలీబేగ్‌గారు మాటలాడినమీదట సభవారు ఫలహారానికి లేచారు

మధ్యాహ్నంచర్చ

ఫలహారానంతరం అసెంబ్లీ తిరిగి సమావేశమైనపుడు శ్రీ బి యస్ మల్లికార్జునరావుగారు మాట్లాడుతూ కార్మిక తగాదాలను పరిష్కరించుటకు అధికారంగల శాసనం చాలా అవసరమన్నారు. కార్మికులు తమ కోర్కెలు బడయుటకు అన్ని ప్రయత్నాలు విఫలమైతేనే తుది అస్త్రముగా సమ్మెచేస్తున్నారు. ఏవో అల్ప కారణాలకు సమ్మెలు జరుగుటలేదు. ఉభయపార్టీలు పరిష్కర్త నిర్ణయాలను అమలు దించేలాగు చేసేందుకు శాసనంలేకపోతే తగాదాలు పరిష్కారం చేయడం సాధ్యం కాదు. గనుక యిట్టి శాసనం చాలా అవసరమని చెప్పారు.

ప్రతిపక్ష నాయకుడు ఇస్మైల్‌గారు లేచి మాట్లాడుతూ ప్రభుత్వం చేయదలచే శాసనాలలోని అంశాలు ప్రజలకు తెలిపి వారు అభిప్రాయము వెల్లడించుటకు అవకాశము యివ్వడము ధర్మమన్నారు.

బిల్లు మరుతులు బాగా అరయుటకు అసెంబ్లీ సభ్యులకు కూడా తగిన అవకాశము యివ్వలేదనీ, అందువల్ల బిల్లును సెలెక్టు కమిటీకి పెట్టాలనే ప్రతిపాదనను తాను బలపరుస్తున్నాననీ అన్నారు.

కార్మికమంత్రి జవాబు

కార్మిక మంత్రి శ్రీ గిరిగారు సమాధానం చెబుతూ యిల్లా అన్నారు. కార్మికుల హక్కులు కాపాడే సమగ్రమైన శాసనం చేయుటకు ముందు తాత్కాలికంగా మధ్యకాలశాసనంగా ప్రభుత్వం యీ బిల్లు తలపెట్టియున్నది. దేశరక్షణ నిబంధనలు అక్టోబరు 1 వ తేదీ నాటికి అంతమయి పోగలవు.

ఆ తరువాత కార్మిక తగాదాల పరిష్కార విషయంలో అడ్జూడికేటరు నియమించేందుకు అధికారం గల శాసనం లేక పోయిన పక్షంలో కార్మికుల తగాదాలు పరిష్కారం అవడం కష్టమగును. అడ్జూడికేటరు తీర్పును ఉభయపక్షాలు విధిగా అంగీకరించవలసి యున్నది గనుక అట్టి మరుతు లేకపోతే చెన్నకటిలాగా తగాదా పరిష్కారములు ఉభయపక్షాలు ఒప్పుకోక పోవడం సంభవించవచ్చు. అట్టి సందర్భం ఏర్పడరాదనియే యీ తాత్కాలిక శాసనం నేను ప్రవేశపెట్టదలచాను బిల్లు గూర్చి సమగ్రముగా అభిప్రాయాలు తెలిసేందుకు అవకాశం ఉండేలాగున బిల్లును సెలెక్టు కమిటీ విచారణకు పెట్టాలని కొందరు సభ్యులు కోరియున్నందున సభవారు బిల్లును ఆమోదించాలని నేను గావించిన ప్రతిపాదనలను ఉపసంహరించుకొని సెలెక్టు కమిటీ విచారణకు ఒప్పుకొనుచున్నాను.

తరువాత స్పీకరు కార్మిక తగాదాయిల పరిష్కారబిల్లు సెలెక్టు కమిటీ విచారణకు పంపాలనే అబ్దుల్ హమీద్ ఖాన్‌గారు చేసిన ప్రతిపాదనను ఓటుకు పెట్టగా సభవారు ఆమోదించారు.

ఇందు నిమిత్తం ఏర్పడిన సెలెక్టు కమిటీలో యీ క్రిందివారు సభ్యులుగా నియమింపబడినారు.

గౌ॥ కే. భాష్యం (అధ్యక్షుడు) గౌ॥ బి. వి. గిరి, శ్రీ బి. యస్ మల్లికార్జునరావు, శ్రీ యస్. గోవిందస్వామి, శ్రీ యం. కన్నియప్పన్, శ్రీ వి. యం రామస్వామి మొదల్యారు, శ్రీ బి. యస్. మూర్తి, శ్రీ రాజమన్నార్, శ్రీమతి అమ్మన్నరాజా, శ్రీ టి. విశ్వనాథం, అబ్దుల్ హమీద్ ఖాన్, అబ్దుల్ మజీద్, శ్రీ పి. వెంకటేశ్వరులు, శ్రీ పి నటేశన్ గార్లు.

కమిటీవారు 7 వ తేదీనాడు నివేదిక సభవారికి సమర్పించాలని స్పీకరు ప్రకటించారు.

కంట్రోలు-సెలక్టుకమిటీ

కంట్రోల్సు చట్టము విచారణ సెలక్టు కమిటీ సభ్యులుగా యీదినుక 15 గురు ఉండాలని ప్రకాశంగారు ప్రతిపాదించగ అంగీకరించబడెను—టి. ప్రకాశం, గౌ॥ భాష్యం, కరంతు, టి విశ్వనాథం, ఆలిబేగ, పి నటేశం, తామ్సను, ఎస్. ఎస్. వరదాచారి, మునుస్వామిపిళ్లై, డాక్టరు కామ్యాలు, ఫెర్నాండెజు, అమ్మన్నరాజ, రామరాజవాడరు, మొహిఉద్దీను కట్టి, హుస్సేనుగార్లు.

ఇండ్లద్దెల చట్టం

గౌ॥ రాఘవమీనన్‌గారు ఇండ్లద్దెల కంట్రోలు చట్టము చర్చించి సెలక్టుకమిటీకి పంపమని ప్రతిపాదించిరి.

అబ్దుల హమీదుఖానుగారు యీచట్టము ఇండ్ల యజమానులకు ఎక్కువ సౌకర్యము లొసంగుచున్నదనియు, అద్దెకున్నవారికిని సహాయకారిగానుందికాని, ఇండ్ల అద్దెలు నూటికి 50 వంతు పెంచుటకు అవకాశ మిచ్చుట బాగులేదనిరి ఇండ్లు మరమ్మత్తులుంచేసి పరిగానుంచుటకు చాల ఖర్చు గుచున్నదని, చిన్నయిండ్లు గలవారు ఆ అద్దెలమీదే బ్రతుకుచున్నారుగనుక, వారు అద్దెలు పెంచుటకు అవకాశ మివ్వకపోతే చాల కష్టపడతారని చెప్పిరి. రూ 50 లోపు అద్దెవచ్చు ఇండ్లను యీకంట్రోలు నుండి మినహాయించాలని సూచించిరి.

రాఘవమీననుగారు వైద్యనాథయ్యరుగారి సందేహానికి బదులు చెప్పుచు. ఇండ్లు ఇండియాచట్టం షెడ్యూలులో స్వకసాయాస్తులు కాని యితర ఆస్తుల మార్పు విషయం రాష్ట్రప్రభుత్వ పాలనక్రిందకు వచ్చును. గనుక, ఇండ్లకంట్రోలు అధికారం రాష్ట్రప్రభుత్వానికి గలదనిరి. హమీదుఖానుగారి సూచనలు సెలక్టుకమిటీలో విచారింపబడగలవని యీ దినుక సభ్యులను సూచింపగ అంగీకరించబడెను—

గౌ॥ రాఘవమీనను, భక్తవత్సలం రుక్మిణిలక్ష్మీపతి, కుమారస్వామిరాజా కె. వరదాచారి, బి. యస్. మూర్తి, ఎస్. ఎస్. వరదాచారి, కె. రాఘవను, ఎం. ఎ. ఈశ్వరన, అ. రజాఖాను, లక్ష్మీఅమ్మాళు, మూసిను, అబ్దుల్ రవూఫ్, కోయా, డా॥ మల్లయ్యగార్లు.

స్థానికసంస్థల చట్ట సవరణ

మదరాసు స్థానికసంస్థల చట్టం 1940, 1942 సవరణచట్టములను సవరించుటకు బిల్లును మంత్రి డానియలు తామసుగారు ప్రతిపాదించుచు, యిది ఎట్టి వివాదం లేని చట్టమనియు 1942 లో స్థానికసంస్థలు జాతీయోద్యమం యడల సానుభూతి తెలిపినందున అప్పటి ప్రభుత్వంవారు స్థానికసంస్థలను రద్దుచేసి, పునరద్ధరించునపుడు ఎన్నికలు లేక ప్రభుత్వంవారు నామినేటు చేయాలని ఒక సవరణ చట్టం గావించిరనియు, నామినేషను పద్ధతి 25 సం॥ల నుండి విడచిపెట్టగా తిరిగి ఆమలు జరుపుట అసభ్యమనిరి. కనుక ఆనామినేషనల పద్ధతి తొలగించుటకు అధికారం తీసుకొనుచు, డిశంబరులో జరుగు ఎన్నికలు పార్టి ప్రాబల్యం లేకుండా ఆమలు జరుపుటకై తాత్కాలికంగా ప్రత్యేకోద్యోగులను నియమించుటకు అధికార మిచ్చుచును యీ కొత్త చట్టము చేయుచున్నామనిరి. ఇబ్రహీంగారు, యీ చట్టానికి తొందరలేదని సెలక్టు కమిటీకి పంపమని సవరణ ప్రతిపాదించిరి.

పి వెంకటేశ్వర్లుగారు సెలక్టు కమిటీకి చాట్టాన్ని పంపాలను సూచనను బలపరచుచు అడ్వయిజరుల పాలనలో జరిగిన తప్పులు రద్దుచేయడానికి చట్టం ప్రతిపాదిస్తూ కాంగ్రెసు మంత్రిగారే గుంటూరు మునిసిపలు అధ్యక్షుని ఏదో చిన్న కారణానికి తొలగించాలని నోటీసుపంపి అడ్వయిజరుల తప్పులే తాము చేయడం బాగు లేదనిరి. పయోజన వోటింగు అమలు జరిపి క్రొత్తబోర్డులకు ఎన్నికలు జరిపించడం మంచిదని మూచించిరి. ఈ రెండు విషయాలు ఆలోచించుటకు చట్టం తొందరగా ఆమోదించక సెలక్టు కమిటీకి పంపమని కోరిరి. రెండు నెలలు ఆలస్యంగా ఎన్నికలు జరిపినా ఫరవాలేదనిరి. సమష్టి నియోజక వర్గాలున్నాయి కనుక ప్రసోర్ప నలు ప్రాతినిధ్యం ఏర్పాటు చేయాలని కోరిరి.

బీగం అమీరుద్దీనుగారు మంత్రిగారు నామినేషనులు వలదని స్పెషలు ఆఫీసరులను నియమించుటను విమర్శించిరి.

అబ్దులు సలాంగారు, సవరణ బలపరచుచు, నామినేషన్లు కూడదన్న కాంగ్రెస్ మంత్రిగారు కేంద్ర ప్రభుత్వమునకు పార్టీ నాయకుడగు నెహ్రూని వారెలు వైస్రాయి నామినేటు చేయుగా ఎట్లంగీకరించిరని ప్రశ్నించిరి. ప్రభుత్వంవారు తమ కనుకూలంగానుండే వారిని నియమించుటకై యీ చట్టాన్ని చేస్తున్నారనిరి. చట్టం కదలుకోవడం మంచిదనిరి.

హమీదుఖానుగారు, ప్రతిపాదనను ఎదిరించుచు యీ చట్టం వివాదాంశం కాదనుట పొరబాటనిరి. ప్రభుత్వంవారు ప్రత్యేక నియోజకవర్గములు కోరేవారికి స్థానికసంస్థలలో గూడ ఏర్పాటుచేయుట మంచిదనిరి.

ప్రభుత్వంవారు నియమించే స్పెషలు ఆఫీసరులు తాత్కాలికంగా నియమింపబడేవారు గనుక, కాంగ్రెసుపార్టీ కనుకూలంగానే వుంటారుగాని, స్వతంత్రంగా నుండబోరనిరి. ఇది తాత్కాలిక ప్రయోజనానికి ఉద్దేశించబడిన చట్టమైన, స్థిరమగు చట్టం చేయునపుడు స్థానికసంస్థలు కేవలం ఒకపార్టీ సంస్థలుగ నుండునట్లు కాక అన్ని పార్టీలవారు ఎన్నుకొనబడుటకు అవకాశ మీయవలెనని కోరిరి.

పోకరుగారు చట్టమును ఎదిరించుచు, స్థానికసంస్థలు అడ్వయిజర్లు ప్రభుత్వం నామినేటుచేసిన సంస్థలయినప్పటికి యీ ఎసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీవారికి అధికసంఖ్యరాలేదా, నామినేటు సంస్థలకు ప్రభుత్వంవారు భయపడనవసరమేమనిరి కేంద్ర ప్రభుత్వంలో కీలుబొమ్మ ప్రభుత్వం స్థాపించబడినపుడు స్థానిక సంస్థలలో ఉంటే తప్పేమిటి అని ఉగ్రగర్జనలు చేస్తూ కూర్చొనిరి.

కె. వరదాచారిగారు, ముస్లిము లీగువారు ప్రతిసూచనకు ఉగ్రులగుట విచారకరంగా నుందని చెపుతు, యింతకాలము యీ దేశంలోనున్న జోహుకుం ప్రభుత్వం, జోహుకుం బోర్డులు మునిసిపాలిటీలు ఉంటూవుండగ అవి పోయినందుకు, పోతున్నందుకు విచారిస్తున్నామన్నారు. తిరుపతి దేవస్థానం సంఘ సభ్యత్వం లేనందుకు జిల్లాబోర్డు అధ్యక్షుడు, అతని వర్గానికి చెందిన సభ్యులును రాజీనామానిచ్చి ప్రభుత్వాన్ని బెదిరించారు అలాంటి వారు బోర్డులలో చేరేరని తెలిపిరి.

అన్నాప్రగడ కామేశ్వరరావుగారు, బిల్లును బలపరచుచు, దేశభక్తులంతా గుండ్లను ఎదిరించి జెయిళ్లకుపోయి త్యాగం చేసిన కాలంలో బోర్డులందు "బ్లాకులెస్సు" చేరారు వారిని తరిమివేయాలి. గుంటూరు మునిసిపలు అధ్యక్షుడు ప్రభుత్వ ఉత్తరువులను ఉల్లంఘించెను. రాజకీయ గారడీలు చేసేవారంతా స్థానికసంస్థలందు చేరేరు. అట్టివారికి లీగువారు సహాయం చేస్తున్నారు. ఇపుడేర్పడిన కేంద్రప్రభుత్వంసభ్యులు పరమ పవిత్రమయిన దేశాభిమానులు, త్యాగబలంవల్ల ఆస్థాన మలంకరించిరి రాజమందిరాలలో పండుకొను నాయకులు కారు. అని కామేశ్వరరావుగారు గంభీరంగా ఉపన్యసించుచుండగా పేలవురు సభ్యులులేచి వారింపదలచిరి. కాని అధ్యక్షుడు ఉపన్యాసధోరణికి ఆటంకం కలగనివ్వలేదు.

జిల్లాబోర్డులు స్థానికసంస్థలను 1942ఉద్యమం యడల సానుభూతి తీర్మానాలు తన ప్రోత్సాహంవల్ల చేసినవనియు, అందుచే వాటిని రద్దుచేసి యుద్ధంపోయేక 2 సం॥ల వరకు యుద్ధకంట్రాక్టరులు మున్నగువారు బోర్డులందుండునట్లు అప్పటి ప్రభుత్వంవారు ఒక చట్టం చేసిరనియు చెప్పిరి ఈ ప్రభుత్వం రాగానే యీ చట్టం చేయవలసింది కాని మంత్రిగారు నడంబరుతో బోర్డులు ఎలాగూ పోతున్నాయికదాయని ఓపికపట్టిరి. చాల నీతియుతమయిన న్యాయమయిన చట్టం కనుక సభ్యులంతా అంగీకరించాలనిరి మునుస్వామి పిళ్లైగారుకూడ బిల్లును బలపరచిరి.

స్పెషలాఫీసర్లు మాత్రం న్యాయంగా ప్రవర్తిస్తారను పూచీయేమిటని రాజాఖాను గారనిరి.

పి. వెంకటేశ్వర్లుగారు ఒక సమాచారము తెలియగోరుచున్నానని లేచి అడ్జర్నమెంటు ప్రతిపాదన చేయదలచితిననిరి.

అధ్యక్షుడు అనిక్రమమైన పద్ధతి కాదు కూచోమని ఆజ్ఞాపించిరి.

క్రొత్త ఎన్నికలు కరిగేలోపల నామినేటెడు బోర్డుసభ్యులు అధ్యక్షులు డబ్బు వృథా చేస్తారన్నారుగదా స్పెషలాఫీసరులు మాత్రం అలాచేయరా? అందుచే నామినేషనులకు స్పెషలాఫీసరులకుగూడ మాపక్షంవారు ప్రతికూలంగా నున్నారని ఆలీబేగు గారనిరి.

క్రొత్తఎన్నికలు జరిగేలోపల స్పెషలు ఆఫీసరులను నియమింపక యీ బోర్డులనే యుంచి ఆర్. డి. ఓ. లు ఎన్నికలు జరిపేటట్లు ఏర్పాటు చేయగోరిరి.

ఆలీబేగుగారుకూడ నామినేషనులు తమకిష్టము లేదనుటకు అ. కాళేశ్వరరావుగారు సంతసించిరి. ఎన్నికల్లు న్యాయంగా జరిపించుటకు తరువాత న్యాయశాస్త్ర విషయమగు చిక్కులు రాకుండాను స్పెషలాఫీసరులను నియమించుటకు ప్రభుత్వంవారు ప్రత్యేకాధికారాలు తీసుకుంటున్నారుఅందు తప్పులేదనిరి నాటికి సభ ముగిసెను.

బ్లాక్‌మార్కెట్

మద్రాసు మంత్రివర్గచర్చ

మద్రాసు, సెప్టెంబరు 6. మద్రాసు మంత్రివర్గ సమావేశం ఈ ఉదయం 10 గంటలమొదలు మధ్యాహ్నం 1 గంటవరకు జరిగింది బ్లాక్‌మార్కెట్ నిర్మూలన కోసం తీవ్రచర్యలు జరిపేవిషయమై మంత్రులు దీర్ఘంగా ఆలోచించినట్లు తెలుస్తున్నది బ్లాక్‌మార్కెట్ సాగిస్తున్నారనే నేరంమీద ప్రభుత్వం కొంతమందినిఅరెస్టు చేయడానికి నిర్ణయించుకున్నట్లు కూడా వినవస్తున్నది.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం:

మద్రాసు అసెంబ్లీ సభ్యుల ప్రయత్నం

ప్రస్తుత మద్రాసు రాష్ట్రమును భాషాప్రయుక్తముగా విభజించుటకు వలయు విషయ సంగ్రహమును సేకరించుటకొరకు ఒక కమిటీని మద్రాసు శాసనసభగాని ప్రభుత్వమువారుగాని, తక్షణము నియమింపవలెననియు, అవసరమైనచో యీ తీర్మానమును శాసనసభయెదుట ప్రత్యేకముగా తీసికొనివచ్చుటకు ప్రభుత్వమువారు ప్రత్యేక సౌకర్యము కొనగవలెననియు కోరుచు శ్రీ కళా వెంకట్రావుగారు మద్రాసు శాసనసభాధ్యక్షునకు ఒక తీర్మాన ప్రతిపాదన నోటీసును యిచ్చిరి. దీనికై కాంగ్రెసుపక్ష కార్యవర్గమువారు మొన్న ఉదయము చర్చించి, తీర్మాన ప్రతిపాదకులు ప్రధానిగారితో సంప్రదించవలసినదిగా నిర్ణయించిరి.

50 మంది ఆంధ్రశాసనసభ్యుల విజ్ఞప్తి

భాషాప్రయుక్త రాష్ట్రవిభజనకు భారతరాజ్యాంగ చట్ట నిర్మాణమునకు పూర్వమే పరిపూర్ణ స్వరూపము నిచ్చుటకు తగు చర్య తీసికొనవలసినదిగా భారతరాజ్యాంగ పరిషత్తు వారిని కోరుచును, అందులో ముఖ్యముగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణము విషయమై ప్రత్యేకంగా తీర్మానము చేయవలసినదని కోరుచును, మద్రాసు ప్రభుత్వమువారిని ఒక ఫాక్టు ఫైండింగు కమిటీని నియమించవలసినదని కోరుచును, ఇప్పుడు మద్రాసులో ఉన్నటువంటి 50 మంది ఆంధ్ర కాంగ్రెసు శాసనసభ్యులు ఒక విజ్ఞప్తిని ప్రధానికి సమర్పించుటకు తయారుచేసిరి.

శ్రీ కళా వెంకట్రావుగారు తదితరులు దీనిని ప్రధానికి అందజేయుదురని తెలియుచున్నది ఈ విషయమై మాట్లాడుటకు శ్రీ వెంకట్రావుగారిని ప్రధానిగారే ఆహ్వానించిరని తెలియుచున్నది.

బహుమతులు

ఇంత కొద్దిలో ఇంత గొప్పగా యిది వరకెప్పుడు పోటీజరుగలేదు. లిటిల్ వుమన్ ఫుట్‌బాల్ పూలులో ప్రతివారం ప్రపంచంలో పాటిలేని వేనకువేలు బహుమతులు యివ్వబడినవి. దీనిలో పాల్గొనటానికి ఆయ్యేఖర్చు రెండు అణాలు మాత్రమే కొపనులకు బొంబాయి, పరేల్ లోని, పరేల్ హౌసు, ఆర్. ఎం. డి. కి. పేర వ్రాయండు.

పెండరు

గుత్తి డిస్ట్రిక్టు, నార్తు వెస్టు లైను మీద 288 మైలునుండి 243 మైలువరకు అయిదు మైళ్లు రీలేయింగుకొరకు, కంకవేయుట మొదలైన పనులకు, 1946-వ సం॥ అక్టోబరు 8-వ తేది మంగళవారము పగలు 12 గంటలవరకు, మదరాసు ఎం. అండ్ ఎస్ ఎం. రైల్వే చీఫ్ యింజనీరుగారిచే సీలు వేసిన పెండర్లు తీసికొనబడును.

సెట్టు 1-కి రు 10/-ల వంతున చెల్లించి దరఖాస్తు పెట్టుకొన్నచో పెండరు ఫారములు యితర డాక్యుమెంట్లు సప్లయి చేయబడును.

పెండరు 1-కి రు 500/-ల వంతున ముందుగా ధరావతు మొత్తమును చెల్లించవలెను.

నిర్దిష్టమైన క్వారీలనుండి కంకర మచ్చు పెండరుతో పంపవలెను.

పని విలువ మొత్తము సుమారు 60,000/-లు.

ఐ.ఎస్.ఆర్. సంపత్ అండ్ కో

303, తంబు చెట్టి వీధి, జి. టి. మద్రాసు.

Tel — "Beloved"

హెడ్డాఫీసు.— 249, నాగ్ దేవస్ట్రీట్, బొంబాయి. 4.

ఫోన్ - 21665. "Tel Sampathco"

డైస్ హల్లర్లు, పిండిమరలు, రోటరీ సూసె మరలు, ఫిల్టర్ ప్రెస్ మరియు పిట్ కన్నిటికి విడిభాగములు అమ్ము వ్యాపారస్థులు మేము బెల్టింగులు, ఆస్బెస్టాస్ షీట్లు పగ్గములు, మరియు శ్రేష్ఠమైన ముడి బరిస్ స్పాట్ పుల్లీలు, షాఫ్టుకప్లింగులు, సెంట్రిఫ్యూగల్ పంపులు యింకా యితర మెషిన్ భాగాలుకూడ సరఫరా చేయుదుము.

గాంధీ జోస్యులు

రవిమ్యత్తు గురించి 5 క్రమ్లంలు ఇడుట రు. 1-0-0 వి. పి. ఖర్చు 0-5-0. ఇయవకిరణ అద్భుత యంత్రం. రు. 3. కనిపించక తాలు ప్రాయకాలం వృత్తి తెలియవలెను. రూపమాలా ఆశ్రమం. తిరుపతి. M G M

కుళ్ళు, బొల్లి

వగైరా పేపుమరుపు, పెగ, పవాలు వ్యాధులకు. గ్యారంటీ చికిత్స: క్యాంబాగా ఉచితము జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, జి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

అమ్మకము

విల్లీస్ - సెడాన్ (Willys Sedan)

చిన్నది అమ్మబడును. మంచి స్థితిలో నున్నది. ఎక్కువ మైళ్లు స్వాసు యిస్తే గలదు. వివరములకు వి. ఆర్. ఎ. చలపతి, 6, సుంకురామచెట్టి వీధి, జి. టి. మదరాసు.

ప్రకటన

నేను ఇదివరలో నిశానిపెట్టి వ్రేలి గుర్తుతో వ్యవహరించుచున్నాను. కాని తేరోజునుండి పొన్నం వీరయ్య అనే నా పంతకముతో వ్యవహరించుచున్నాను. ఇప్పటిమందీ యెవరైన నా నిశానిపెట్టి వ్రేలి ముద్ర వేసి నాకు అపకారముచేయు ఉద్దేశ్యముతో చేయు అక్రమపు పనులు చెల్లనేరవు

21-8-46 పొన్నం వీరయ్య,
పెనుమూలి, గుంటూరుజిల్లా.

ల్యాంపులు

నమ్మకమైన "టిల్లీ" లాంపులను కొనుడు ఇంగ్లండులో తయారైనవి. నక్కని కాంతితోవెలిగే లాంతరు ఇంటా, బయటా, మేపానులో వాడవచ్చును చీరువడ్డా పరవాలేదు.
RADHA KANTO DOSS & SONS LTD., 211 Old China Bazar Street, Calcutta.

CATARACT

Try Dogon's "EYE-CURE" (Regd guaranteed specific for CATARACT and I other eye-troubles. No risk Thousands cured without operation. Safe, sure, worldwide reputed and tested Success guaranteed articulars free Price Re. 3/- postage A. 12 Kemala Works, (A P) Panchpota, Bengal.

దూది, బంగారము, వెండి, మిరియాలు, పేర్లలో ఫార్వార్డు, రెడీ వ్యాపారమునందు కొద్దిపెట్టుబడితో పెద్దవ్

కాలిమీద పుండ్లచే బాధపడకుడు

జాంబక్ బాధను పోగొట్టి గారడీలాగున మాన్పును.

జాంబక్ బాధను యెట్లా మాన్పినదా, వ్రణములనుంచి రక్తము కారుట యెట్లు పోగొట్టినదా యని మీ రాశ్చర్యపోవుదురు. మీరు చేయునదల్లా, జాంబక్ బాగుగా రాచి పైన కట్టుకట్టవలెను. జాంబక్ లోని శుద్ధిపర్చిన మూలికల మూలెల త్వరగా చర్మము లోనికి యింకును. ఈ విధముగా బాధ, మంట త్వరగా తగ్గింపబడును.

ఏజంట్లు — దాదా & కో., పి. టి. మద్రాసు.

ZAM-BUK

ఇందులో జంతువుల క్రొవ్వుకలియు లేదు.

కడుపు నొప్పియా?

తిన్న ఆహారము పులుపుగా మారిన, కడుపులో వాయువుచేరిన, కడుపులో మంట, కడుపునొప్పి, బాంతియగునట్లున్న, మరితర జీర్ణశక్తియొక్క అటంకములను నిర్మూలించుటలో అనేకమందిచే 'మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరు' వాడబడుట చూడ ఎంత నమ్మకమైనదో తెలియగలదు

తలనొప్పులు, మనస్సు క్రుంగుట, నిద్రపట్టకుండుట, గుండె దడదడ కొట్టుకొనుట, ఇవన్నియు కడుపులో తారుమారైన సంభవించును వీటికి ఈ పౌడరును తప్పకుండ ఉపయోగించవలెను.

పై సుదహరించిన వాటిలో దేనితోనైనను బాధపడుచుందిన, మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరును వేడి కొని, సేవించి, బాధ ఎంత త్వరగా నివారణమగునో మీ స్వానుభవము వలన తెలుసుకొనుడు.

మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరును తప్ప మరేదీ కొనకుడు. దానిమీద "అలెక్సాండర్ మెక్లీన్" అను చిహ్నముండును

మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరును ఉపయోగించుడు.

MACLEAN Brand Stomach Powder

Alex Maclean

టెండరు

ఎం. అండ్ ఎస్ ఎం. రైల్వే

ధనియాలు సప్లై చేయుటకు

టెండరు

1946 అక్టోబరు, నవంబరు మాసములలో 180 టన్నుల ధనియాలు సప్లయిచేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లను సీలు చేసి, కవరుమీద "GS/OR/81 of September 1946" అని వ్రాసి పంపవలెను

టెండర్లు నిర్ణీతఫారములలో పంపవలెను మద్రాసు, పార్కుటౌన్ రైల్వే పే-మాస్టర్ అండ్ క్యాషియర్‌వద్ద కాపీకి రు 1/- వంతున చెల్లించి టెండరు ఫారములు తీసికొనవచ్చును. టెండరు ఫారము ఖరీదుక్రింద పంపే మణియార్డర్లు, పోస్టల్ ఆర్డర్లుయావత్తు రైల్వే పే-మాస్టర్ అండ్ కాషియర్ అడ్రసుకు పంపవలెను.

టెండరు ఫారమునకుగాను చెల్లించిన ఖరీదుకు పే-మాస్టర్ అండ్ క్యాషియర్ వల్ల యివ్వబడే అఫీషియల్ రశీదును చూపించి, దినసపంతకముదారుని ఆఫీసులో టెండరుఫారము, సరుకు సప్లయికి సంబంధించిన షరతులు నిబంధనలు పొందవచ్చును టెండరు ఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు. టెండరుఫారము ఖరీదు వాపసు చేయబడదు.

పూర్తిచేసిన టెండర్లను తీసుకొను ఆఖరు తేదీ 23-9-46 సాయంత్రము 3 గంటలు.

Madras 3-9-46 — Dy GENERAL MANAGER, (Grain Shops)



ఉల్లాసకరమైన కాఫీ గాని టీ గాని చప్పరించిన తరువాత—అంతటితో ఆగిపోవు. ఉల్లాసంగా ఒకచిన్న పికారు చేయడానికి — నవోత్సాహ మిచ్చే పొగ పీల్చడం అవసరం ఆ పొగ చక్కగా తృప్తినిచ్చేదై యుండాలి. కనుక నీవు పనామా కావలెను. మరిచిపోకుము.



10, 20 సిగరెట్లు ఎయిర్ టైట్ (వాక్యూమ్) ప్యాకింగులో దొరకును

Panama CIGARETTES

WHATEVER THE SIPS, PANAMA FOR THE PUFFS

GOLDEN TOBACCO CO BOMBAY 24 — GT 104 GREEN & ADVTG.

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., G. T., Madras.

అజాద్ హింద్ ఫౌజ్ సైనికులు

ఉద్యోగాలగూర్చిఆలోచిస్తున్నామని ప్రధాని ప్రకటన

చెన్నపురి, సెప్టెంబరు 6 నేడు మదరాసు అసెంబ్లీవారు సమావేశమైనపుడు ఈ రాష్ట్రంలో అజాద్ హింద్ సేనకు సంబంధించినవారెంతమంది ఉన్నదీ, వారిని పోలీసులు వెన్నంటుచున్నారా అనిడి. దొరయరాజపాండ్యన్ గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రధాని ప్రకాశం గారు ఇంకా ఏమీ ఈ సమాచారం ప్రభుత్వానికి రాలేదన్నారు. ప్రతిభగల సైనికులకు పనికల్పించటం తదితరులకు ఉద్యోగాలిచ్చేవిషయం ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారనిగూడా చెప్పారు.

శ్రీ నటేశచెట్టి - యు పి. లో వీరిని హోంగార్డులుగా తీసుకున్న సంగతి ప్రధానికి తెలియునా?

స-గౌరవసభ్యునివల్ల తెలుసుకుంటున్నాను

యస్. నాగప్ప-వారిలో ప్రవీణులు చాలామంది ఉన్నారని ప్రభుత్వానికి తెలుసునా?

స-ఉండి ఉండాలి.

శ్రీ వి. వి. మునుస్వామిళ్లై-ఎప్పుడు నిర్ణయం చేస్తారు?

స-భారతప్రజాప్రభుత్వం అధికారంలోకివచ్చింది, ఈ విషయంలో వారు నిర్ణయించే విధానానికి ఎదురుచూస్తున్నాము.

శ్రీ ఎస్ నాగప్ప-అంతవరకు ఈప్రవీణుల ప్రావీణ్యాన్ని వినియోగించుకోకుండా రాష్ట్రాభ్యుదయాన్ని అరికట్టవలసిందేనా?

స-ప్రతి ప్రవీణుని సహాయం తీసుకుంటాము

శ్రీ కాళేశ్వరరావు - వీరంతా కాంగ్రెసును బలపరచేవారు, కాంగ్రెసుశిక్షణక్రింద ఉన్నవారు అయినందువల్ల వీరి పంట పోలీసుల పంపటం అనవసరంకాదా?

స-ఆప్రశ్నకు ఆస్కారంలేదు

డా॥ కాయ్యాల్ - కర్నూలు, కడప జిల్లాల్లో తిండిలేక వీరెందరో మలమల మాడుతూన్న సంగతి ప్రధాని ఎరుగునా?

స-నాకు వార్తలేదు. గౌరవసభ్యుడు వివరాలు ఇస్తే సంతోషంతో తెలుసుకుంటాను.

ఆలీబేగ్:-ప్రభుత్వంవారి విధానం ఏమి? ఏపార్టీకి చెందినవారిని ఎన్నుకుంటున్నారు?

స-వాళ్లు ఏపార్టీని బలపరుస్తున్నారని నేను అనుకోను వాళ్ళు ఏపార్టీకి చెందినవాళ్లుకారు

డా॥ కాయ్యాల్-వీరిడబ్బును చాలా బాగం ప్రభుత్వం వళిరపరచుకున్న సంగతి ప్రధానికి తెలుసునా?

స-మాకెల్లాంటివార్తారాలేదు.

శ్రీనివర్తి- వీరంతమంది ఉన్నారో సమాచారాన్ని చేకరించి సభవారికి నివేదిస్తారా?

స-మాకు లభ్యమయినంతవరకు సమాచారం అంతా చేరాక సభవారికిని వేదిస్తాము.

జనాబ్ సలాం - బర్మాతువల్లకుండానే అజాద్ హింద్ ఫౌజులో పనిచేశామని ఎంతోమంది మోసంగా తిరగటం లేదా?

స-గౌరవసభ్యుడు అల్లాంటివారి పత్తా పట్టి ఇస్తే గ్రహిస్తాం

జనాబ్ సలాం' అన్ని శాఖల్లోనూ యుద్ధంనుంచి తిరిగివచ్చినవారికి ఎన్ని ఉద్యోగాలు అట్టే పెట్టిఉంచారు?

స: సమాచారాన్ని అడిగాము, వచ్చాక సభవారిఎదుట ఉంచుతాము.

జనాబ్ ఆలీబేగ్ ఆ ఉద్యోగాల కోసం అడ్వర్టయిజు చేస్తారా?

స. చెప్పలేను.

శ్రీ ఎస్. నాగప్ప. యుద్ధంనుంచి తిరిగి వచ్చినవారంటే ఐ. ఎన్. ఎ. వాళ్లుగూడా ఉంటారా?

స. కావచ్చు.

జనాబ్ ఆలీబేగ్ యుద్ధబృందమంటే బ్రిటిషు ఇండియన్ ఆర్మీవారు చేర్చుకున్నవాళ్లనీ, అజాద్ హింద్ ఫౌజ్ వాళ్లు అంటే భారత జాతీయసైనికులనీ అర్థం కాదా?

స' యుద్ధబృందం వాళ్లంటే ఆర్మీవాళ్లచేత రిక్రూటు అయినవాళ్లే అజాద్ హింద్ ఫౌజుఅంటే అందులో రిక్రూటు అయినవాళ్లు, జాతీయసేనలోచేర ఇచ్ఛగల ఇతరులుగూడా ఉన్నారు.

ఆలీబేగ్ ' ఏ బృందం వారికైనా ముందు ఉద్యోగాలివ్వాలనే నిబంధన ఉంటుందా?

స ఆలోచిస్తున్నాము.

సలాంగారు ఐ. ఎన్. ఎ. వాళ్లను చేర్చుకుంటామంటే యుద్ధంనుంచి తిరిగి వచ్చినవారికి ఇస్తామన్న నిబంధనలలో మార్పు తెస్తున్నారా?

స' అసలు ఒక విధానాన్ని నిర్ణయించుకోలేదు. మార్పుకు తావేది?

శ్రీనివర్తి' సామ్రాజ్యయుద్ధంలో పోరి వచ్చిన సైనికులకు, జాతీయప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడం న్యాయమా?

స. ఆలోచిస్తున్నాము.

శ్రీ కోసల్రాం. ప్రభుత్వోద్యోగాలు ఐ. ఎన్ ఎ వారికి ఇవ్వరాదనే నిబంధన ఉన్నదా?

స లేదు.

ప్ర పోలీసు, జెయిలు, స్థానికసంస్థల శాఖలలో వారిని చేర్చుకుంటారా?

స' ఆలోచిస్తున్నాము.

శ్రీ అన్నాప్రగడ. యు. పి లో పోలీసులుగా వారిని చేర్చుకున్నారన్న సంగతి తెలుసునా?

స తెలియదు

ప్ర ఇక్కడగూడా పోలీసు, తదితర శాఖల్లోనూ చేర్చుకుంటారా?

స. ఆ విషయమే ఆలోచిస్తున్నామని చెబుతున్నాను.

ఆరోగ్య శాఖాభివృద్ధి కమిటీ శిఫార్సులు

శ్రీ ఏ. బి. శెట్టిగారు ఆరోగ్యశాఖా మంత్రిని యిట్లా ప్రశ్నించారు.

• ప్రజారోగ్య పరిస్థితులు పరిశీలించి అభివృద్ధి మార్గాలను సూచించుటకు నియమితమైన కమిటి సిఫార్సులను ప్రభుత్వం ఆలోచించినదా? ఆ సిఫార్సులను ఆధారంగా తీసుకొని ప్రభుత్వమేమైనా పథకాన్ని నిశ్చయించి యున్నదా?

మంత్రి కమిటి సిఫార్సులను ప్రభుత్వం ఆలోచిస్తున్నది. వాటిలోని సూచనలను అమలు పరుచుటగూర్చి యెట్టి నిర్ణయాలు యింకా జరుగలేదు.

బేగం అమిరుద్దీన్ జిల్లా బోర్డులు, మునిసిపాలిటీలు ప్రజారోగ్య కార్యాలకుగాను వెచ్చించవలసిన మొత్తాలను వెచ్చించకపోవడంవల్ల ప్రజారోగ్యం అధ్వాన్నమగుచున్న విషయం మంత్రిగారికి తెలుసునా యనగా అప్రశ్న అప్రస్తుతమని సమాధానమివ్వబడెను.

మరో ప్రశ్నకు సమాధానంగా కమిటీ నివేదిక అసెంబ్లీ లైబ్రరీలో ఉందనీ దానిని చూచుకోవచ్చుననీ మంత్రిగారు సమాధానమిచ్చారు.

హామీద్ ఖాన్. మెడికల్ ఇంజనీరింగు కళాశాలలకు ప్రవేశం విషయంలో 20% స్థానాలు ప్రతిభావంతులకు ప్రత్యేకించే సిఫార్సులగాక మరేవైన సిఫార్సులను ప్రభుత్వం అమలు పరచినదా?

మంత్రి ప్రతిభావంతులకు 331/3 స్థానాలు యివ్వవలెనని నివేదికలో సిఫార్సు ఉన్నది. ప్రస్తుత స్థితిబట్టి మేము 20% స్థానాలు మాత్రమే యివ్వటానికి నిశ్చయించాము. ఇదిహూడా యీ సంవత్సరానికి తాత్కాలిక ఏర్పాటుగానే ఎంచవచ్చును.

మరో సంవత్సరం అట్టి ఏర్పాటుఉంచడమా లేదా అనే విషయం అపుడు ఆలోచించబడును. ఇతర సిఫార్సులేవియును ప్రభుత్వం ఆలోచనకు తీసుకోలేదు.

ఈ ముఖ్య ఉత్తరువును కొందరు మంత్రులు మాత్రమే ఆలోచించి గానించారా అనే ప్రశ్నకు సమాధానంగా గౌ॥ రుక్మిణమ్మ తాన, ప్రధాని, విద్యామంత్రి ఆలోచించి ఉత్తరువు చేసినట్లు తెలిపారు. క్యాబినెటులో యీ విషయమై చర్చ జరుగలేదు.

ప్రధాని' ఈ విషయమై సభ్యులు యింతగా అభిప్రాయాలు తెలిపియున్నందున యీ ఉత్తరువు క్యాబినెటు ముందర పెట్టడమగును.

డాల్మియ సిమెంటు కార్మికసంఘం

శ్రీ కే. ఆనందనంబియార్ బదులు శ్రీ వెంకటేశ్వరులుగారు యీ క్రింది ప్రశ్నను పరిశ్రమల కార్మికమంత్రికి వేశారు.

డాల్మియా పురంలోని డాల్మియా సిమెంటు లిమిటెడ్ మేనేజరు 'ఆ కంపెనీ కార్మిక యూనియను రిజిస్టరు చేయవద్దని ట్రేడు యూనియనుల రిజిస్ట్రారుకు 1945 సెప్టెంబరు 25 వ తేదీని లేఖ వ్రాసినది వాస్తవమేనా? ట్రేడు యూనియనుల రిజిస్ట్రారు ఆ మేనేజరుకు ఏమి బదులు వ్రాశాడు? డాల్మియా సిమెంటు కార్మిక సంఘంవారు తమ కష్టనిష్ఠూరాలు తెలుపుకొంటు అందజేసిన విజ్ఞప్తి విషయమై కార్మిక కమీషనరు ఎట్టిచర్య తీసుకొన్నాడు?

సమీ అట్టి జాబు అందినది. ఆ మేనేజరుకు ఎట్టి ప్రత్యుత్తరం పంపలేదు. ఆ విషయంలో చర్యతీసుకోవాలనే అవసరం కన్పించలేదు

పంటలయొక్క తెగలు నిర్మూలనకార్యం

పంటలు తెగులుపట్టకుండా చేయుటకును, దానిని పూర్తిగా నిర్మూలించుటకును 1945 ఏప్రిల్‌లో మదరాసునందు జరిగిన రాష్ట్ర పెటరినరీ సభ సిఫార్సులు ఆలోచించి నివేదించుటకు ప్రభుత్వం నిపుణుల కమిటీని నియమించినదా యని శ్రీ ఏ. బి. శెట్టిగారు వ్యవసాయమంత్రిని అడిగారు.

మంత్రి'—అవసరమని తోచిన చర్య యీ విషయంలో తీసుకోడమైనది. నిపుణుల కమిటీ నియమించవలసిన అవసరం కన్పించలేదు.

కళాశాలలో అభ్యర్థులకు ప్రవేశం

మెడికలు, ప్రెసిడెన్సీ, ఇంజనీరింగు కళాశాలలలో యీసాలలోను గత మూడేండ్లలోను ఎందరు బ్రాహ్మణులు, బ్రాహ్మణేతరులు, ముస్లిములు, షెడ్యూలు జాతులు, క్రైస్తవులు చేర్చుకోబడ్డారని బేగం మీర్ అమిరుద్దీన్ గారు విద్యామంత్రిని ప్రశ్నించారు. విద్యామంత్రి సమాధానంలో యీక్రింది వివరాలు తెలిపారు.

	సం	బ్రా	బ్రాహ్మణేతర	ము	షే	క్రై
మెడికల్	1946	38	44	10	1	23
	1945	26	52	14	1	20
	1944	24	52	16	1	20
	1943	20	50	8	3	28
ప్రెసిడెన్సీ	1946	381	283	19	4	45
	1945	342	253	29	4	32
	1944	338	211	28	4	33
	1943	238	225	20	3	36
ఇంజనీరింగ్	1946	83	187	32	8	25
	1945	17	54	14	4	11
	1944	22	47	14	6	12
	1943	21	40	20	5	12

బేగంమీర్ అమిరుద్దీన్ — బ్రాహ్మణుల సంఖ్య పెరగడానికి కారణం ప్రతిభను బట్టి ప్రవేశం యివ్వడమని నిర్ణయించడమేకదా.

స —అయ్యది సాధ్యమే.

బేగం -కొన్ని స్థానాలు ప్రతిభ గలవారిని ప్రత్యేకించిన ఉత్తరవును చేయుట ప్రభుత్వం రద్దుచేయునా?

స'—ఆ విషయం ఆలోచించబడును

ఆలీబేగ్ —ఈ విషయం క్యాబినెటు మొత్తం నిర్ణయించినదా?

ప్రకాశం -కొందరు మంత్రులు ఆలోచించి ఆ ఉత్తరవు జారీచేయడమైనది. ఆ విషయం క్యాబినెటు ముందర పెట్టబడును.

విదేశాలలో ఉన్నత వైద్యవిద్య పొందుటకు వెళ్లటానికి దరఖాస్తు పెట్టుకొన్న హరిజనుడైన చీరాల అసిస్టెంటు సర్జను శ్రీ ఎతిరాజు దరఖాస్తు ఏల అంగీకరింపబడలేదని శ్రీ యస్. నాగప్పగారు ఆరోగ్య శాఖా మంత్రిని అడుగగా అట్టి దరఖాస్తు ప్రభుత్వానికి అందనేలేదని సమాధానం యివ్వబడెను స్థానిక అధికారులు ఆ దరఖాస్తు ప్రభుత్వానికి పంపలేదనీ ఆ విషయమును విచారణ చేయాలని ఆయన తిరిగి కోరగా అది అనవసరమని మంత్రి బదులు చెప్పెను.

మదరాసు ధరలు

మదరాసు, సెప్టెంబరు 6'

వేరుసెనగ: (581పౌ॥ 1-8 ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెడికల్ (సేల్స్‌టాక్సుతో సహా) పప్పు మదరాసుపెల 97-0-0.

ఇంగ్లీషు కాండి (500 పౌను గలది) 1-8 చెక్కురకంస్టాకులేదు. ఎక్సు పెల్లర్ (సేల్స్‌టాక్సుతో సహా) మదరాసు, "ఆఫీసు" 226-0-0 227-0-0 "బజారు" 230-0-0 టెంకాయనూనె 88 పౌను గల డబ్బా 85-0-9 అనుదంపాల్ డిలెవరీ ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులుగలది 270-0-0 చక్కెర'ఉయ్యూరు "ప్యారీ" 52-6-7, మోతిహారీ 52-8-10 హట్వా' 52-8-9.

బంగారు- బండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1 కి ఎడ్వర్డు బొమ్మ పెల 68-0-0 పెట్లాబంగారు తులం 102-0 0 మూసబంగారు 101-0-0 నీను బెండి తులము 100 కి (రెడి) 167-8-0 తులం బెండి 1 కి 1-11-6.

న్యూయార్కు దూది మార్కెటు

న్యూయార్కు, సెప్టెంబరు 5'

న్యూయార్కు దూది: అక్టోబరు 36 33/36 38 డిసంబరు 36 33/36 35 జనవరి 36.08/36 08 మార్చి 36.06/36.06 మే 35.74 / 35 74 జూలై 35.16/35.16 అక్టోబరు 33 06/33 06 డిసంబరు 32 76/32 76 జనవరి 32 69/32.69

మిడ్లింగ్ బోజరు	37.20
అక్టోబరు (గరిష్ఠధర)	36.34
(కనిష్ఠధర)	36.04

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం బెం	36.04
నిన్న	36 00
నేటి ముగింపు బెం	36 33
నిన్న	35.98

ఉజ్జ్వలమైన సతీత్వము

పండితరత్న గోపాలాచార్యులవారి

అరుణ

గర్భశయరోగ నివారిణి.

అరుణ బహుదోషములను పోగొట్టి, పరిపూర్ణ స్త్రీత్వమును ప్రసాదించగల స్వయం సంపూర్ణ మగు ఔషధము. అట్టి దానిని విడువక సేవించినట్లయితే, మిమ్ము ఆరోగ్యవంతులను జేయుటయేగాక, మీ జీవన పరమావధి యగు ఆనందానందమును తప్పక మొసగును.

ఆయుర్వేదాశ్రమం, లిమిటెడ్
టి-నగర్. . మద్రాసు.

EASTERN 378

శాస్త్రోక్తముగా తయారుకాబడి గుణవంతములైన సమస్త ఆయుర్వేద ఔషధములు దొరకును.

స్థాపితము 1918

కేటలాగు సలహా ఉచితము

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
పెడ్డాపేటు ఏలూరు.

GOVERNMENT OF INDIA

DISPOSALS

(SECTION CPM OF 2nd CATALOGUE)

CAPITAL ASSETS, PLANT, MACHINERY, HEAVY CONSTRUCTIONAL MATERIALS

Following types of stores are available for sale:

Hand Tools - Eyed tools including agricultural implements, etc.

Machine Tools - Lathes, drilling, shaping, binding, blotting, planing, milling machines, grinders, etc.

Engineering and Constructional machinery - Air compressors, workshop, lifting and transport, gas welding and cutting machinery, etc

Electrical machinery and plant - motors, generators, generating plant, transformers, distribution and control apparatus, electrical engines, electric furnaces and ovens, batteries and cells, refrigerating, heating and lighting equipment, boilers, etc.

Engines - Internal Combustion engines, steam turbines, gas engines, etc

Road making machinery - Excavating, earth shifting and surfacing machinery, road rollers, asphalt and surface treating machinery, tar sprayers, stone crushers concrete mixers, etc

Other machinery - Agricultural, Dairy, pumping, waterworks, refuelling machinery, etc.

Full details giving description and condition of stores, quantity, location, etc. and the method of tendering are contained in Section CPM of the Second Catalogue which is available at Rs 3/- from the addresses given below.

1. Publicity Officer, Directorate General of Disposals, Shahjahan Road, New Delhi.
2. Regional Commissioner, Strand House, Ballard Estate, Bombay
3. Regional Commissioner, 6, Esplanade East, Calcutta
4. Regional Commissioner, The Mall, Lahore.
5. Regional Commissioner, 15/159 Civil Lines, Cawnpore
6. Dy Regional Commissioner, Variawa Building, Mcleod Road, Karachi
7. DY Regional Commissioner, United India Life Building, Esplanade, Madras
8. All important Chambers of Commerce and Trade Associations

Mail orders for the catalogue must be accompanied by Money Order or Indian Postal Order

In addition to the Officers mentioned in the catalogue, permits to view stores located in any area may be obtained from the Regional Officer for that area

Note. Watch for further announcement regarding Section CPM of Third Catalogue which will contain a further list of stores available for disposal

ISSUED BY THE DIRECTORATE GENERAL OF DISPOSALS, DEPARTMENT OF INDUSTRIES & SUPPLIES, NEW DELHI